



19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 18 మార్చి 2026 పేజీలు 9


ప్రజల ఆరోగ్య పరిరక్షణలో

## ఆహార భద్రత అత్యంత కీలకమైంది

జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఆహార భద్రత అత్యంత కీలకమని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. రెడ్‌హిల్స్‌లోని ప్యాప్సీలోగల కె.ఎల్.ఎన్. ప్రసాద్ ఆడిటోరియంలో ఏప్టీసిసిఐ ఆధ్వర్యంలో మంగళవారం ఫుడ్ సేఫ్ట్ అండ్ స్టాండర్డ్స్ ఆథారిటీ ఆఫ్ ఇండియా సహకారంతో, యమ్ బ్రాండ్స్ ఆధ్వర్యంలో కె.ఎఫ్సీ ఇండియా సహయోగ్ కార్యక్రమం ప్రాయోజకత్వంలో వీధి ఆహార వ్యాపారులకోసం ఫుడ్ సేఫ్ట్ ట్రైనింగ్ సర్టిఫికేషన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి పాల్గొని ప్రసంగిస్తూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఆహార భద్రత అత్యంత కీలకమైనందని,ప్రతి సంస్కృతిలో ఆహారానికి ఉన్న ప్రాధాన్యతను ప్రస్తావిస్తూ, ఆహారం పవిత్రమైందని,ఆహారం తయారుచేసి,అందించే వ్యాపారస్తు లు నైతిక,సామాజీక బాధ్యతతో పనిచేయాలని ఆమె సూచించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అనే భావనను ప్రస్తావిస్తూ ఆహారంపట్ల గౌరవాన్ని ఆమె తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, శుభ్రత, నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగ్గా పాటించాలని, గ్లోవ్స్, క్యాప్స్,ఏప్రన్స్ వినియోగం,

మిగతా 2లో

శ్రీరామనవమి వేడుకలకు భక్తులకు

## ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- శ్రీరామనవమి ఏర్పాట్లపై కూకట్‌పల్లి రామాలయంలో సమీక్ష సమావేశం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మంగళవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో కూకట్‌పల్లి రామాలయంలో రాబోయే శ్రీరామనవమి ఉత్సవాలకు సంబంధించి ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఉత్సవాలకు భారీగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్, శాంతిభద్రతలు, ట్రాఫిక్ విభాగాల అధికారులు పరస్పరం సమన్వయం చేసుకుని చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు తాగునీటి సౌకర్యం సమృద్ధిగా ఉండేలా చూడాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి లోపం లేకుండా నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సూచించారు. అలాగే భక్తులు కూడా అధికారులకు సహకరించి, వారు సూచించిన మార్గదర్శకాలను పాటించాలని కోరారు. ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని, అన్నదాన కార్యక్రమాలు సజావుగా జరిగేలా ఎక్కువ స్టాళ్లను ఏర్పాటు చేయాలని ఆలయ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్, శాంతిభద్రతలు, ట్రాఫిక్ తదితర విభాగాల అధికారులు, మాజీ కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, మాధవరం రోజా దేవి రంగారావు, మాజీ చైర్మన్ తులసిరావు, సూర్యారావు, ఆనందరావు, అశోక్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేత 'అమీన్ బాయ్' ఆధ్వర్యంలో

## మౌలాలిలో 'ఇఫ్తార్ విందు'

హాజరైన కేటీఆర్, ఎమ్మెల్యేలు మర్రి రాజశేఖర్ రెడ్డి, వివేకానంద గౌడ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నిరాహార దీక్ష బూనిన ముస్లింలకు మంగళవారం మౌలాలి డివిజన్ సీనియర్ నేత అమీనుద్దీన్ ఆధ్వర్యంలో మనీషా కన్వెన్షన్ హాల్‌లో పెద్ద ఎత్తున 'ఇఫ్తార్ విందు' ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ముఖ్య అతిధిగా హాజరయ్యారు. గౌరవ అతిథులుగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి , కుత్బు లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ తదితరులు

మిగతా 2లో

## సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు లబ్ధి

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి; సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు పెద్దఎత్తున సహాయం అందు తోందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలి పారు. నాగోల్ డివిజన్ పరిధిలోని జైపూరి కాలనీలో నివసిస్తున్న విజయకుమారి గుండె సంబంధిత సమస్యలతో బాధపడు తుండగా, వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండ టంతో ఎమ్మెల్యేను సంప్రదిం చారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అవసరమైన వైద్య ఖర్చుల వివరాలను సీఎం సహాయనిధికి పంపించి సాయం అందేలా చర్యలు తీసుకున్నారు. ఫలితంగా రూ.2 లక్షల ఎల్.ఓ.సీ చెక్కును బాధితురాలి భర్త విశ్వనాథ్ కు అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, సీఎం సహాయనిధి పేదల ఆరోగ్య పరిరక్ష ణలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ఈ పథకం పేదలకు వరంలాంటిదని, ఆధునిక వైద్య సేవలు పొందేం దుకు ఇది గొప్ప అండగా నిలుస్తుందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ భారాసా నాయ కులు ఆనంతుల రాజిరెడ్డి, ఆందోజు సత్యం చారి, పగిడిమర్రి శంకర్, నారి శంకర్ తదితరులు పాల్గొన్నారు

# స్త్రీ సూక్తం పౌరాణిక పద్య నాటకానికి ప్రశంసల వెల్లువ





వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃనేటి సభ్య సమాజంలో పురుష ప్రాధాన్యంతో కూడిన పురుష సూక్తమే నడుస్తోందని, అవనిలో, ఆకాశంలో సగమైన స్త్రీ మాటకు, ఉనికికి విలువ లేదని, ఇక నైనా కాలం మారి పురుషసూక్తం పోయి స్త్రీ కి వలువలు పెరిగే, ప్రాముఖ్యముండే స్త్రీ సూక్తం రావాలి, చట్టాలు, శాసనాలు తయారు కావాలని స్త్రీ అభ్యుదయమే జగతికి నిజమైన ప్రగతి అన్న కథాంశంతో తయారు గాబడిన పౌరాణిక పద్య నాటకం స్త్రీ సూక్తం తెలంగాణ రాష్ట్రంలో 2026 సంవత్సరంలో నిర్వహించిన అన్ని జాతీయ స్థాయి పద్యనాటక పోటీలతో ఉత్తమ తృతీయ ప్రదర్శనగా ప్రేక్షకుల, న్యాయ నిర్ణేతల అభినందనలు, ప్రశంసల వెల్లువ కురిపించింది. ఈ నాటకాన్ని నిర్మించి, సమర్పించిన కళాపిపాసి బిక్కనవోలు సత్యానందం ను వారి సంస్థ శ్రీ శ్యామలాంబ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ హైదరాబాద్ వారిని, వారి అభిరుచిని అందరూ కొనియాడారు. ఈ నాటకాన్ని రచించిన తడకమళ్ల రామచందర్‌రావు కు, దర్శకత్వం వహించిన చిట్టా వెంకట శివ ప్రసాద్‌ను పలువురు పెద్దలు విలువలు గల నాటకాన్ని తీర్చి దిద్దారని ప్రశంశించారు. ఈ నాటకంలో శుక్రాచార్యుడుగా ఇ. హరినాద్, వృషపర్యుడుగా వి. సూర్యప్రకాష్, తాన తందానలుగా సిహెచ్. బాలనాగేశ్వర్‌రావు, సిహెచ్.వి.ఆర్.కె మూర్తి, యయాతిగా ఎస్. అంజిరెడ్డి, పురోహితుడుగా కె.పి. శర్మ, యదువు పురుడుగా మధు, శ్రీ లక్ష్మి, రాజు దేవయాని, శర్మిష్టలుగా తిరుమలేశ, శ్రీ మతి యశోద, తదితరులు తమ తమ పాత్రలకు పూర్తి న్యాయం చేకూర్చారని, భవిష్యత్తులో జరిగే తెలుగు రాష్ట్రాలలోని అన్ని నాటిక పోటీలలో మా నాటకానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని ప్రేక్షకుల, పెద్దల ఉవాచ.

# బిసి హాస్టల్ స్థలాన్ని కబ్జాల నుంచి కాపాడాలి

### గోపి నగర్, బాపు నగర్, నెహ్రూ నగర్ సంక్షేమ సంఘం డిమాండ్







శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : గోపినగర్ లోని శేరిలింగంపల్లి మండల బిసి బాలుర వసతి గృహం స్థలాన్ని కబ్జాల నుంచి కాపాడాలని గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్, శేరిలింగంపల్లి మండల తహసిల్దార్ మహిపాల్ రెడ్డి, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే, రంగారెడ్డి జిల్లా బిసి డెవలప్మెంట్ అధికారి డిప్యూటీ డైరెక్టర్ కేశురాంలతో పాటు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లకు వినతి పత్రాలు అందజేశారు. వసతి గృహం ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్న ప్రహరి నిర్మాణం చేపట్టడం లేదని సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహానికి రక్షణ లేకపోవడంతో ప్రాంగణం కబ్జాలకు గురవుతుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బాలుర వసతి గృహం స్థలాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ బస్తీల వాసులు పాల్గొన్నారు.

## అక్రమంగా గ్యాస్ కొరతను సృష్టిస్తే అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటాం–సి.ఆర్.ఓ. రాజిరెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అక్రమంగా గ్యాస్ కొరతను సృష్టించేవారిమీద కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా రేషనింగ్ అధికారి రాజిరెడ్డి హెచ్చరించారు. మంగళవారం డి.ఎస్.ఓ. శ్రీనివాస్,ఫీల్డ్ సిబ్బందితోకల్సి నగరంలోని శ్రీనగర్‌కాలనీలోగల సందీప్తి హెచ్‌పిసిఎల్ ఏజెన్సీని, ఆకస్మికంగా తనిఖీ చేసి, ప్రస్తుత ఎల్.పి.జి. సరఫరా పరిస్థితిని ప్రత్యేకంగా పరిశీలించారు. తనిఖీ సమయంలో స్టాక్ రిజిస్టర్లను పరిశీలించడం జరిగిందన్నారు. వినియోగదారులతో మాట్లాడి గ్యాస్ సరఫరా స్థితిగతులు,ఇబ్బందులను అడిగితెలుసుకున్నారు. ఏటువంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడవద్దని గ్యాస్ డిస్ట్రిబ్యూటర్‌లను హెచ్చరించారు. జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 643 గృహ వినియోగం ఎల్.పి.జి. సిలిండర్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ సివిల్ సప్లయ్ ఏ.ఎస్.ఓ.,సిబ్బంది పాల్గొన్నారు.

# అమీన్‌పూర్ స్వర్ణపురి కాలనీ వ్యభిచార గృహంపై పోలీసుల దాడులు

### ఐదుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు



సైబరాబాద్,మేజర్ న్యూస్ : గుట్టుచప్పుడు కాకుండా ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠాను మంగళవారం అమీన్‌పూర్ పోలీసులు దాడులు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించి సీఐ పి.నరేష్ తెలిపిన వివరాల ప్రకారం అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హెచ్‌ఎంటి స్వర్ణపురి కాలనీ లో వ్యభిచారం జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో ఇన్‌స్పెక్టర్ పి. నరేష్ ఆధ్వర్యంలో ఎస్ఐ ప్రకాష్, పోలీస్ సిబ్బంది కలిసి దాడి నిర్వహించారు. హెచ్‌ఎంటీ స్వర్ణపురి కాలనీ అక్కడ తనిఖీ చేయగా 516 గల ఇంటిలో ఝార్ఖండ్ రాష్ట్రానికి చెందిన పింటూ అన్సారీ అనే వ్యక్తి బెంగాల్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు యువతులతో కలిసి నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని పింటూ అన్సారీ తో పాటు ఇద్దరు యువతులు షిమా షైక్, మేంఫుల్ ఖాతూన్ లు ఇద్దరు విటులు రాసిట్ శంకర్, అభిజిత్ బిస్వాస్ లను అరెస్ట్ చేసి వారిని రిమాండ్ కు తరలించారు.

### సినీ నటి రేణు దేశాయ్‌పై...

# సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు

### నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సోషల్ మీడియా వేదికగా మహిళలను, సెలబ్రిటీలను లక్ష్యంగా చేసుకుని అసభ్యకర వ్యాఖ్యలు చేస్తున్న వారిపై సైబరాబాద్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ముఖ్యంగా నటి రేణు దేశాయ్ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగిన పోలీసులు... నిందితులను కటకటాల వెనక్కి నెట్టారు. గత కొంతకాలంగా తనపై వస్తున్న అశ్లీల కామెంట్లు, వ్యక్తిగత దూషణలపై రేణు దేశాయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇటీవల సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. తన ప్రతిష్ఠకు భంగం కలిగిస్తూ, అసభ్య పదజాలంతో వేధిస్తున్న నాలుగు సోషల్ మీడియా అకౌంట్లపై ఆమె ఫిర్యాదు చేశారు. దీనిని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు, సాంకేతిక ఆధారాల సాయంతో నిందితులను గుర్తించి ఇద్దరిని అరెస్టు చేశారు. మిగిలిన ఇద్దరి కోసం గాలింపును మరింత వేగవంతం చేశారు. కేవలం రేణు దేశాయ్ మాత్రమే కాకుండా, నటి అనసూయను వేధించిన కేసులోనూ ఒకరిని పోలీసులు ఇప్పటికే అదుపులోకి తీసుకున్నారు. "చీకట్లో ఉండి ఫేక్ అకౌంట్లతో కామెంట్లు చేస్తే ఎవరూ పట్టుకో లేరని అనుకోవద్దు.. మీరు ఎక్కడున్నా సాంకేతిక పరిజ్ఞానంతో పట్టుకుంటాం" అంటూ సైబరాబాద్ పోలీసులు కేటుగాళ్లకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. సెలబ్రిటీలే కాకుండా సామాన్య మహిళలు కూడా ఇటువంటి వేధింపులకు గురైతే... వెనుకాడకుండా ఫిర్యాదు చేయాలని సూచించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మహిళలకు పోలీసులు భరోసా ఇచ్చారు.

### ప్రజల ఆరోగ్య పరిరక్షణలో

# ఆహార భద్రత అత్యంత కీలకమైంది

**మొదటి పేజి తరువాయి :**పరిశుభ్రమైన నీటి వినియోగం, మిగిలిన పదార్థాలు,వం టనూనెను మళ్ళి వినియోగించకూడదన్నారు. వినియోగదా రులను కుటుంబ సభ్యులుగా భావించి, అదే స్థాయిలో నాణ్యతతో ఆహారం తయారు చేయాలని ఆమె సూచించారు. కల్తీ వస్తువులు, కల్తీ ఆహారంద్వారా ఆనేక వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని, కృత్రిమ రంగులు,హానికర పదార్థాల వినియోగం ఆరోగ్యానికి ప్రమాదకరమని, నాణ్యమైన ఆహార పదార్థాలు,వస్తువులను నమ్మకమైన వనరులనుంచే కొనుగోలు చేయాలన్నారు. ప్రధాన మంత్రి సూక్ష్మ ప్రాసెసింగ్ సంస్థల ఫార్మలైజేషన్ పథకంకింద ప్రభుత్వం వీధి ఆహార వ్యాపారులు,సూక్ష్మ వ్యాపారులకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు, అర్హులైన వ్యాపారస్తులు బ్యాంకులనుంచి రుణాలు ఉండడంవల్ల ప్రభుత్వం సబ్సిడి కల్పిస్తుందని,వీధి వ్యాపారులు తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఫ్టీసిసిఐ ఉపాధ్యక్షులు శ్రీనివాస్,ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ. రీజియన్ డైరెక్టర్ బాలూ నాయక్, ఆమన్ గుప్తా, తెలంగాణ ఫుడ్ సేఫ్ట్ శాఖ మాజీ డిప్యూటీ డైరెక్టర్ విజయ్‌కుమార్,ఫోస్టాక్ సీనియర్ డైరెక్టర్ సుజాత, ఫుడ్ సేఫ్ట్ ట్రైనర్ డా. ఆంజనేయులుతోపాటు సుమారు 500 మందికిపైగా వీధి వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ నేత 'అమీన్ బాయ్' ఆధ్వర్యంలో

# మౌలాలిలో 'ఇఫ్తార్ విందు'

**మొదటి పేజి తరువాయి :**

హాజరైనారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందన్నారు. ఖురాన్ ఆవిర్భవించినది ఈ రంజాన్ మాసంలోనేనని ముస్లింలు భావిస్తారని, అందుకే ఈ నెల రోజుల పాటు ముస్లింలు నియమ నిష్టలతో ఉంటూ కఠోర ఉపవాస దీక్షలు చేపడుతుం టారని, అల్లా నామస్మర ణతో ఆధ్యాత్మికత వాతావరణంలో గడుపు తారని తెలిపారు. రంజాన్ మాసంలో ఉపవాసం చేపట్టిన ముస్లింలకు ఇఫ్తార్ విందునివ్వడం ఆచారంగా వస్తుందని, ఇది ఎంతో పుణ్యకార్యమన్నారు. ఈ సందర్భంగా ఇంత పెద్ద కార్యక్రమం తలపెట్టిన, నిర్వాహ కుడు, సోదరుడు అమీనుద్ధీన్ ను కేటీఆర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇఫ్తార్ మత సామరస్యతకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. ప్రతి ఒక్కరి పై అల్లా ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిస్తూ, ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు అందజేశారు. సమాజంలో సౌహార్ధం, శాంతి, సోదరభావం పెంపొందాల ని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు కేటీఆర్ రంజాన్ శుభా కాంక్షలు తెలియజేశారు. ఇఫ్తార్ విందు కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణం లో భక్తి శ్రద్ధలతో కొనసాగింది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ముస్లిం సోదరులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరైనారు.

# సాయి పేరెంటల్స్ లిమిటెడ్ ఐపీఓ కోసం ఆర్‌హెచ్‌పీ దాఖలు

## ప్రతి షేర్‌కు రూ. 372,-రూ. 392 ధర బ్యాండ్ నిర్ణయం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వివిధ ఔషధ తయారీ రంగంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న సాయి పేరెంటల్స్ లిమిటెడ్ (ఎస్‌పీఎల్ ) సంస్థ, తన ప్రతిపాదిత ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ ) కోసం 2026 మార్చి 16న రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ (ఆర్ హెచ్‌పీ ) ను హైదరాబాద్‌లోని రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ , ఎస్ఈబిఐ , అలాగే నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఈ ) మరియు బోంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ ) వద్ద దాఖలు చేసినట్లు ప్రకటించింది. ఈ ఐపీఓ లో రూ . 2,850 మిలియన్ వరకు కొత్త షేర్ల ఇష్యూ మరియు 31,57,880 ఈక్విటీ షేర్ల వరకు ఆఫర్ ఫర్ సేల్ ఉంటుంది. కంపెనీ తన షేర్లను ఎన్ఎస్ఈ మరియు బీఎస్ఈ స్టాక్ ఎక్స్చేంజ్‌లలో లిస్ట్ చేయాలని భావిస్తోంది. ఇష్యూ వివరాలు : ఆఫర్ పీరియడ్: మంగళవారం, మార్చి 24, 2026 -- శుక్రవారం, మార్చి 27, 2026 ఫ్రెష్ ఇష్యూ: రూ. 2,850 మిలియన్ , ఆఫర్ ఫర్ సేల్ : 31,57,880 షేర్లు , ఫేస్ వాల్యూ: రూ.5, బీఆర్ఎల్ఎం అరిహంత్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ ,ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ ఒ మేనేజింగ్ డైరెక్టర్ వ్యాఖ్యలు అనిల్ కే కే మాట్లాడుతూ "మా ప్రయాణం ఒక స్పష్టమైన దృష్టితో కొనసాగుతోంది--- ఇన్నోవేషన్ ఆధారిత, ఐపీ -లీడ్ ఫార్మాస్యూటికల్ సంస్థగా ఎదగడం. ఈ ఐపీఓ మా సంస్థ అభివృద్ధిలో ఒక కీలక మైలురాయి. ఇది మా వ్యూహాత్మక లక్ష్యాలను వేగవంతం చేయడానికి సహాయపడుతుంది. ఐపీఓ ద్వారా సమీకరించిన నిధులను గ్లోబల్ ఫార్ములేషన్ వ్యాపార విస్తరణకు, అలాగే సీడీఎంఓ సామర్థ్యాలను పెంచడానికి వినియోగించుకుంటాము. మా అంతర్జాతీయ విస్తరణలో భాగంగా, ఆస్ట్రేలియాలోని నవ్‌ముడ్ ఫార్మసులికల్ ను కొనుగోలు చేయడం ద్వారా కొత్త మార్కెట్లలో ప్రవేశించగలుగుతున్నాము. ఇది మా గ్లోబల్ ప్రెజెన్స్‌ను బలోపేతం చేస్తుంది." అని అన్నారు.

# వీబీఎన్ 5కే రన్ 2026"ను ప్రకటించిన వైశ్య బిజినెస్ నెట్‌వర్క్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పారిశ్రామికవేత్తల మధ్య సహకారాన్ని, అభివృద్ధిని ప్రోత్సహించే ఒక చైతన్యవంతమైన కమ్యూనిటీ ప్లాట్‌ఫామ్ అయిన వైశ్య బిజినెస్ నెట్‌వర్క్ (వీబీఎన్ ), "ఒకే సమాజంగా పరుగెత్తండి" అనే ఇతివృత్తంతో వ్యాపార నాయకులు, కుటుంబాలు మరియు విస్తృత సమాజాన్ని ఒకచోట చేర్చే లక్ష్యంతో చేపట్టిన కమ్యూనిటీ ఫిట్‌నెస్ కార్యక్రమమైన వీబీఎన్ 5 కే రన్ 2026ను ప్రకటించడం గర్వంగా ఉంది. ఈ పరుగు మార్చి 22, 2026న హైదరాబాద్‌లోని జలవిహార్‌లో జరగనుంది. ఫిట్‌నెస్ ద్వారా ఆరోగ్యం, ఐక్యత మరియు నెట్‌వర్కింగ్‌ను అలవర్చుకోవడానికి సభ్యులను, పాల్గొనేవారిని ఇది ప్రోత్సహిస్తుంది. వైశ్య పారిశ్రామిక సమాజాన్ని బలోపేతం చేసే కార్యక్రమాలను నిరంతరం ముందుకు నడిపిస్తున్న వైశ్య బిజినెస్ నెట్‌వర్క్ వ్యవస్థాపకుడు శ్రీ శివ కుమార్ ఎమ్మాడి అలియాస్ ఎమ్మాడి మరియు అపెక్స్ చైర్మన్ అభిషేక్ చందాల నాయకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఆరోగ్యకరమైన జీవనశైలి బలమైన పారిశ్రామికవేత్తలను, బలమైన సంబంధాలను మరియు బలమైన వ్యాపార పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తుందనే ఆలోచనను ఈ పరుగు ప్రోత్సహిస్తుంది. ఈ కార్యక్రమం యొక్క తత్వాన్ని **నాలుగు సాధారణ వాక్యాలలో సంగ్రహించవచ్చు:** ఫిట్‌నెస్ కోసం పరుగెత్తండి. సమాజం కోసం పరుగెత్తండి. మరింత వ్యాపారం కోసం పరుగెత్తండి. నెట్‌వర్క్ కోసం పరుగెత్తండి -- ఎందుకంటే నెట్‌వర్కే నికర విలువ. ఈ కార్యక్రమానికి ప్రముఖ ముఖ్య అతిథులు కూడా హాజరవుతారు: ఆర్.వి. కర్ణన్, కమిషనర్, జీహెచ్‌ఎంసీ, వి.సి. సజ్జనార్, ఐపీఎస్, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్, టి.జి. భరత్, పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. వారి ఉనికి, ఆరోగ్యం, నాయకత్వం మరియు అర్థవంతమైన సమాజాన్ని ప్రోత్సహించే సామాజిక కార్యక్రమాల ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది.

# రెనోవా ఎన్ఐజిఎల్ హాస్పిటల్స్‌లో ఘనంగా దావత్-ఎ-ఇఫ్తార్ విందు




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో బంజారా హిల్స్‌లోని రెనోవా ఎన్ఐజిఎల్ హాస్పిటల్స్‌లో దావత్-ఎ-ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మత పెద్దల ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఉపవాస దీక్షను విరమించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ ఆత్మశుద్ధి, నియమ నిష్ఠలకు ప్రతీకగా నిలుస్తుందని, సమాజంలో శాంతి, ఐక్యత పెంపొందించడంలో ఈ పర్వదినం ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. రెనోవా గ్రూప్ చైర్మన్ డా. పెద్దిరెడ్డి శ్రీధర్ మాట్లాడుతూ రంజాన్ పరస్పర ప్రేమ, సౌహార్దానికి సంకేతమని, ఇలాంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను బలోపేతం చేస్తాయని అన్నారు. ఈ సందర్భంగా అతిథులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, ముస్లిం సోదరులు పాల్గొన్నారు

# అశోక్ నగర్ గణేష్ ఆలయంలో జరిగిన దొంగతనం కేసును ఛేధించిన పోలీసులు

● ఆభరణాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు ● ముగ్గురు నిందితులు అరెస్ట్



సైబరాబాద్,మేజర్ న్యూస్ : సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో అశోక్ నగర్ శ్రీ వరసిద్ధి వినాయక ఆలయంలో ఈ నెల 10న జరిగిన దొంగతనం కేసును పోలీసులు కేవలం వారం రోజుల్లోనే ఛేదించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు.మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం మహేందర్, సాయి కుమార్ జైల్లో పరిచయం కావడంతో ఆలయాలను టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. వీరికి శ్రీనివాస్ అనే వ్యక్తి సహకరించినట్లు చెప్పారు.నిందితులు రాత్రి వేళల్లో ఆటోలో ఆలయాల వద్ద రెక్కీ నిర్వహించి, సీసీ కెమెరాలు లేకపోవడం లేదా సెక్యూరిటీ గార్డులు లేని ప్రాంతాలు ఎంపిక చేసుకుని, తాళాలు సులభంగా తెరుచుకునే ఆలయాల్లో దొంగతనాలు చేసినట్లు విచారణలో తేలింది.బీడీఎల్ భానూర్, శంకర్‌పల్లి, దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదు దొంగతనాల కేసులు వీరిపై నమోదయ్యాయి. అశోక్ నగర్ కేసు విచారణలో ఈ ఐదు కేసులను కూడా పోలీసులు ఛేదించారు. నిందితులపై గతంలో పలు కేసులు ఉన్నట్లు, జైలుకు వెళ్లి వచ్చినట్లు పోలీసులు తెలిపారు.నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు అధికారులు వెల్లడించారు. ఉగాది పండుగకు ముందు దొంగలను పట్టుకుని దొంగిలించిన ఆభరణాలు తిరిగి అందజేయడంతో ఆలయ కమిటీ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే పండుగల దృష్ట్యా ఆలయాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసి, అవి సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో నిరంతరం పరిశీలించాలని ఏసీపీ శ్రీనివాస్ సూచించారు. నైట్ సెక్యూరిటీ గార్డులను నియమించుకోవాలని, మంచి తాళాలు వేయాలని సూచించారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో శుభ్రతకు ప్రాధాన్యం

## జోనల్ కమిషనర్




నిజాంపేట్ మేజర్ న్యూస్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో శుభ్రతకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు జోనల్ కమిషనర్ పేర్కొన్నారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం 12వ రోజు నిజాంపేట్ సర్కిల్ 58 పరిధిలో విస్తృతంగా శుభ్రత కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సి అండ్ డి వ్యర్థాల తొలగింపు, పార్కులు, రోడ్డు డివైడర్ల నిర్వహణ, అలాగే జీవీపీ ల తొలగింపు పనులు చేపట్టారు. దోమల నియంత్రణలో భాగంగా ఆయిల్ బాల్స్ విడుదల చేయడంతో పాటు యాంటీ లార్వల్ చర్యలు చేపట్టి, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సర్కిల్‌ను సందర్శించి శుభ్రత పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, చెత్తను నిర్దిష్ట ప్రదేశాల్లో వేయడం, శానిటేషన్ కార్యక్రమాలకు సహకరించడం ద్వారా ప్రజా భాగస్వామ్యాన్ని పెంపొందించాలని ఆయన అధికారులు సూచించారు.

# ఉగాది వేడుక!:



మారిషస్ లో జరుగుతున్న ఉగాది వేడుకలలో భాగంగా పటేల్ రమేశ్ రెడ్డి, చైర్మన్, తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ, మరికంటి భవాని రెడ్డి, విశ్వకర్మ డి ఆర్ కే, డైరెక్టర్, సింగిడి సాంస్కృతిక సంస్థ, మారిషస్ దేశాధ్యక్షులు, గౌరవనీయులు ధర్మ గోకుల్ ని, పబ్లిక్ అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ లచ్చుమన పెంటయ్య తో తెలంగాణా పర్యాటక విశేషాలను తెలియజేసి, వారిని మర్యాద పూర్వకంగా తెలంగాణా కు అహ్వానించారు.

**: ముషీరాబాద్‌మేజర్ న్యూస్**

**IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD.**

O.S. No. 704 of 2026

Between:-

1. Smt. MuthepakaSuguna, W/o. Late MuthepakaNarsimulu,
2. Muthepaka Dora Raju, S/o. Late MuthepakaNarsimulu,
3. MuthepakaMadhusudan, S/o. Late MuthepakaNarsimulu, Plaintiff Nos. 1 to 3 are Residing at H.No. 8-2-601/G/183/B, Road No. 10 11, Gouri Shankar Nagar, Banjara Hills, Hyderabad-500034.
4. PottuBhavani, W/o. P. Hari Babu, D/o Late MuthepakaNarsimulu, R/o. 1-4-34, Kandiguda, Kapra Mandal, Sainikpuri, Hyderabad-500094

....Plaintiffs

AND

1.The Tahsildar,Khairtabad Mandal,
2. All Other concerned ...Defendants

To,

All Concerned

Please take notice that the plaintiffs have filed suit for declaration to declare the legal status of Late MuthepakaNarsimulu, in O.S.No. 746 of 2026 and the same is posted to 10-04-2026 at 10.30 A.M. for appearance and objections. Incase anybody having any claims in the above suit, they may approach the above mentioned Hon'ble Court with their claim. Otherwise the matter will be decided in ex-parte.

(BY ORDER OF THE COURT)

**MOHAMMED IMROZ**

Advocate& Associates

Office: M1&M2, H.No.3-6-728, Himaythanagar, Hyderabad.

Counsel for Plaintiffs

Ph: 91 33 88 29 24.

**IN THE COURT OF HON'BLE ADDL.JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR**

O.S. No. 75 OF 2026

Between:

SMT R.VIJAYA And others

... PLAINTIFFS

AND

THE TAHSILDAR, Musheerabad Mandal, And others

... DEFENDANTS

To

D-2 ALL CONCERNED

The Plaintiffs had filed the above suit for Declaration to declare them as Legal Heirs of deceased Late R.Rama Krishna, S/o Late Raja Ram in respect of Plot No.145 in Ganesh Enclave, admeasuring 200 sq.yds in Sy.No.908 and 909, Situated at Koheda Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District and bounded on North: Plot No.144, South: Plot No.146, East: Road and West: Plot No.120. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 02.04..2026 at 10.30 a.m. Therefore, you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.

(BY ORDER OF THE COURT)

Sd/-

**B.JEEVAN KUMAR, D.RAVI KUMAR, D.SANDEEP KUMAR**

Advocates,

11-14-290, Srinagar Colony,

L.B.Nagar, Hyderabad-500 074.

# ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలం

## బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి బొల్లంపల్లి ఇంద్రసేనారెడ్డి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అధికారంలోకి వచ్చి మూడు ఏళ్లు కావస్తున్న ఆరు గ్యారంటీలు అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి బొల్లంపల్లి ఇంద్రసేనారెడ్డి ఆరోపించారు. హామీలను వెంటనే ప్రజలకు అందచేయకుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు హిమాయత్ నగర్ తాసిల్దార్ కార్యాలయం వద్ద డివిజన్ అధ్యక్షురాలు గూడెపు మాధవి ఆధ్వర్యంలో నిరసన ను బిజెపి నేతలు వ్యక్తం చేశారు. అనంతరం తహసిల్దార్ కు వినతి పత్రం పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇంద్రాసేన రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, సంక్షేమ పథకాలు అమలు కావడం అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున నిధులు వస్తున్నప్పటికీ, అవి ప్రజలకు చేరడం లేదని ఆరోపించారు. ఒకో పథకానికి 50 నుంచి 70 శాతం వరకు కేంద్రం నిధులు ఇస్తున్నా, ఆ డబ్బు ఎక్కడికి వెళుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నదని చెప్పారు. రాష్ట్రంలో అభివృద్ధి, కొత్త పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు కనిపించడం లేదని అన్నారు. రియల్ ఎస్టేట్, ఫార్మాస్యూటికల్, డిఫెన్స్, ఐటీ రంగాలకు చెందిన వ్యాపారవేత్తలను వేధించి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కొత్త ప్రాజెక్టులు ప్రకటించడం ప్రజలను మోసం చేయడమే అన్నారు. వివిధ శాఖల్లో ఉద్యోగులకు జీతాల చెల్లింపులు సక్రమంగా జరగడంలేదని వెల్లడించారు. ప్రజలు ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. రాష్ట్రంలో మార్పు ఖాయం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పందిర్ల ప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులు , కేశబోయిన. శ్రీధర్, నర్సింగ్ గౌడ్, సత్యనారాయణ, సుధాకర్, అభిషేక్, భాను ప్రకాష్, అనిల్ ముదిరాజ్ , వాణిశ్రీ, నాగమణి, రాజు గౌడ్, కార్తీక్ ముదిరాజ్, నరేష్ ముదిరాజ్, రాజేష్, మురళీ కృష్ణ, తుల్జా తదితరలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్‌ను విధిగా పాటించాలి : నిమ్మ అశోక్ రెడ్డి





ఆల్వాల్, సూర్య (మేజర్ న్యూస్ ): మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా ఆల్వాల్ మండలం లో ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ను పాటించడం లేదని ఆల్వాల్ సర్కిల్ 'ఎ 'బ్లాక్ అధ్యక్షులు నిమ్మ అశోక్ రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు సోమవారం మాజీ ఎమ్. ఎల్. ఎ., మైనం పల్లి హన్మాంతారావు ఆదేశాల మేరకు ఆయన ఆల్వాల్ కాంగ్రెస్ నాయకులతో కలసి మండల రెవెన్యూ అధికారి కి తహసీల్దార్ కార్యాలయం లో పిర్యాదు చేశారు. ఆల్వాల్ లో ఇటీవల చేపట్టిన పలు ప్రభుత్వ కార్యక్రమాలైన శాది ముబారక్, కళ్యాణ లక్ష్మి వంటి కార్యక్రమాలకు స్థానిక ప్రజా ప్రతినిదులను ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులను పిలువకుండా ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆయన పిర్యాదులో పేర్కొన్నారు. నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు సంబందించినవిగా ఉండటం తో అన్ని పార్టీల ప్రజాప్రతినిధులకు సమాచారం ఇచ్చి ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానించడం అవసరమని తెలిపారు. కొన్ని సందర్బల్లో ఇతర పార్టీల నాయకులను మాత్రమే ఆహ్వానించి కార్యక్రమాలు నిర్వహించడం సరైన వాయిదానం కాదని, ఇదీ ప్రజాస్వామ్య విలువలను దిగజారుస్తుందని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తు లో ఎలాంటి ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించాలన్నా ప్రోటోకాల్ తప్పక పాటించాలని ఎమ్. ఆర్. ఓ., ను కోరారు. కార్యక్రమం లో పలువురు కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు.

## శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నేడు ఉగాది ఉత్సవాలు

### దేవులపల్లి పవన్‌కుమార్ సిద్ధాంతిచే పంచాంగ పఠనం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం భక్త సమాజం - వేద భూమి వారి సంయుక్త ఆధ్వర్యంలో వనస్థలిపురం సచివాలయనగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం సాయంత్రం ఉగాది ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి, సీనియర్ న్యాయవాది వి. సూర్యప్రకాష్‌లు తెలిపారు. ఆలయంలోని కళా వేదికపై ఈనెల 18 బుధవారం సాయంత్రం దేవులపల్లి పవన్‌కుమార్ సిద్ధాంతి వారిచే పంచాంగ శ్రవణం ఉంటుందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలయ కమిటి చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య, కార్యదర్శి పాలూరి సత్యనారాయణ, విశ్రాంత సంస్కృత ఉపన్యాసకులు, రాష్ట్రపతి పురస్కార గ్రహీత పిటిజివి రంగాచార్యులు, సచివాలయనగర్ కాలనీ అధ్యక్షులు పింగళి సాంబశివరావు, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ టి.డి.పి కంటెస్టెడ్ కార్పోరేటర్ గద్దె విజయ్‌నేత హాజరవుతున్నట్లు తెలిపారు. హనుమంతరావు ఆధ్వర్యంలో శ్రీ స్వరమంజరి వారి సినీ సంగీత భక్తి పాటల విభావరి జరుగుతుందన్నారు. భక్తులు, కాలనీల వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని మూర్తి కోరారు. ఉత్సవాలలో భాగంగా ఉగాది పచ్చడి సరుకులను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు వారు తెలిపారు.

## మల్లారెడ్డి కాలనీలో ట్రాఫిక్ నియంత్రణ కొరకు అధికారులతో చర్చిస్తా -శాంతి శ్రీనివాస్ రెడ్డి



ఆల్వాల్, సూర్య (మేజర్ న్యూస్ ): ఆల్వాల్ మల్లారెడ్డి కాలనీ లో ట్రాఫిక్ నియన కొరకు అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించే ందుకు కృషి చేస్తానని మాజీ ఆల్వాల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మల్లారెడ్డి కాలనీ వాసులు ట్రాఫిక్ వల్ల ఇబ్బందులను ఎదురుకుంటున్నామని చేసిన పిర్యాదు మేరకు మంగళవారం పట్టణ ప్రణాళికావిభాగం ఎ. సి. పి., శ్రీనివాస్ రెడ్డి తో కలసి క్షేత్ర స్థాయిలో పరిస్థితిని అంచనా వేయాడానికి కాలనీ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె కాలనీవాసులతో మాట్లాడారు. ట్రాఫిక్ వల్ల ఎదురౌతున్న ఇబ్బందులను, రద్దీ ని నియాంత్రించి వాహనాలా రాకపోకలను సులభతరం చేసేందుకు చంద్రాపురం కాలనీ గుండా వెళ్లే ప్రత్యామ్న్యాయ రహదారిని క్లియర్ చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాలనీ వాసులు ఆమెకు విన్నవించారు. అనంతరం మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ వీలైనంత త్వరగా సంబంధిత అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు విశ్వేశ్వర రావు అధ్యక్షులు, నిఖిల్ కార్యనిర్వాహక అధ్యక్షులు, కిరణ్ ప్రధాన కార్యదర్శి, హరి ప్రసాద్ ఉపాధ్యక్షులు, రమణ మూర్తి కోశాధికారి, భాస్కర్ రావు సలహాదారు , కాలనీ వాసులు పాల్గొన్నారు.

## తెలంగాణ చేతి వృత్తిదారుల ధర్నా!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః తెలంగాణ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద గల ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించారు. మొత్తం 11 వృత్తిదారుల సంఘాలు ఈ ధర్నాలో పాల్గొన్నాయి. 2026-27బడ్జెట్‌లో వృత్తిదారుల సంక్షేమం కోసం రూ.25వేల కోట్లు కెటాయించాలని నేతలు కోరారు. గత బడ్జెట్‌లో కెటాయించిన నిధులు మొత్తం ఖర్చుచేయాలని కోరారు. బీసీ సబ్‌ప్లాన్‌చట్టం చేయాలని డిమాండ్ చేసారు. మేనిఫెస్టోలో వృత్తిదారులకు కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. వృత్తిదారులు అందరికి పెన్షన్ ,ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని తెలిపారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌ను అన్నిరంగాల్లో అమలు చేయాలని నేతలు డిమాండ్ చేసారు. సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ యంవీరమణ, విశ్వకర్మ వృత్తిదారుల సంఘం-కూరెళ్ళనరసింహాచారి, రాళ్ళబండి కుమారస్వామి, మత్స్యకార్మిక సంఘం-గోరెంక ల నర్సింహా, లెల్లెల బాలకృష్ణ, గొర్రెలు, మేకలు పెంపకదారుల సంఘం -కే.గోపాల్, ఉడుత రవీందర్ పాల్గొన్నారు. రజక, కల్లుగీత ,వడ్డెర, బ్యాండ్ వాయిద్య కళాకారులు, క్షౌర,,ఒగ్గు కళాకారులు-తదితర వృత్తిదారుల సంఘం ప్రతినిధులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

## 'వరల్డ్స్ అపార్ట్' పుస్తక ఆవిష్కరణ




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గ్లోబల్ లీడర్‌షిప్ నిపుణుడు ఎడ్ కోహెన్ రచించిన "వరల్డ్స్ అపార్ట్: ఎ ట్రూ స్టోరీ ఆఫ్ కరేజ్, కనెక్షన్ అండ్ చేంజ్" పుస్తకాన్ని హైదరాబాద్‌లో ఆవిష్కరించడం అభినందనీయని ఐకెవా బోర్డు సభ్యురాలు అర్చన నాయుడు తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ హోటల్ లో నిర్వహించిన ఐకెవా వార్షిక సమావేశం లో అర్చన నాయుడు మాట్లాడుతూ... నాయకత్వం, ఆలోచనల మార్పిడి, ప్రొఫెషనల్ సంబంధాల బలోపేతానికి ఈ వేదిక ఉపయోగపడుతుందని తెలిపారు. వర్చువల్‌గా పాల్గొన్న ఎడ్ కోహెన్, తన పుస్తకం భారతదేశంలో విడుదల కావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ పుస్తకం తనతో పాటు సహరచయిత్రి దేవి బొడ్డు జీవిత అనుభవాల ఆధారంగా రూపుదిద్దుకున్నదని తెలిపారు. ఇందులో వ్యాపారవేత్తలు, కార్పొరేట్ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ విద్యా కమిషన్ నివేదికపై చర్చ!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః తెలంగాణ విద్యాకమిషన్ నివేదిక పై చర్చా కార్యక్రమం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో (బాగ్‌లింగంపల్లి)లో ఫోరం ఫర్ డిబేట్ సంస్థ నిర్వహించింది. ప్రొఫెసర్లు, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, రిటైర్డ్ టీచర్స్ ఈ చర్చలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరై తెలంగాణ విద్యాకమిషన్ నివేదిక మన రాష్ట్రంలో విద్యావ్యవస్థ మెరుగుకు దోహదపడుతుందని అన్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చితే మన విద్యావ్యవస్థలో సంస్కరణలకు అవకాశం ఉందని నివేదిక చెబుతుందని అన్నారు. పాజిటివ్‌గా నివేదికను గుర్తించి స్వాగతించాలని సూచించారు. విద్యారంగానికి చెందిన పలువురు నేతలు నివేదిక-ను తప్పు పట్టారు. మన తెలంగాణ రాష్ట్రంలోని వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ప్రభుత్వ విద్యను అడ్డుకునేలా ఈ నివేదిక ఉందని, ఇది చెత్త నివేదిక అని విమర్శించారు. నివేదకను ప్రభుత్వం వెంటనే తిరస్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యావేత్తలు, ఉపాధ్యాయనేతలు, విద్యార్థిసంఘాల నేతలువీరే-ప్రొ.ఎల్ .లింబాద్రి, ప్రొ.ఏ.వినయ్‌బాబు జేఎన్‌టీయూ, ప్రొ.కే.లక్ష్మీనారాయణ(సెంట్రల్ యూనివర్సిటీ), ప్రొ.బి.శివారెడ్డి (మహాత్మాగాంధి యూనివర్సిటీ),ఓ.నర్సింహారెడ్డి, ఏ.జయంతి,ఎంవీ గోనారెడ్డి, ఉపాధ్యాయసంఘాల నేతలు-సీహెచ్ అనిల్‌కుమార్,సీహెచ్.రవి,దామోదర్‌రెడ్డి, విద్యార్థి సంఘాల నేతలు-మహేశ్,అనిల్,పృథ్వి, విజయ్,నాగరాజు, మణికంఠ...తదితరులు ఈ చర్చలో పాల్గొన్ని ప్రపంచీకరణ, సరళీకరణ నేపథ్యంలో ప్రపంచబ్యాంక్ విధానాలకు,కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఈ విద్యాకమిషన్ కమిటీ నివేదిక ఉందని ఆగ్రహం వ్యక్తం చేసారు.

# బాలానగర్ "వై" జంక్షన్ వద్ద మల్టీ లెవల్ ఫ్లైఓవర్ పనులు ప్రారంభం



కూకట్ పల్లి మేజర్ న్యూస్, హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించి రహదారి భద్రతను మెరుగుపరచడం లక్ష్యంగా చేపట్టిన హెచ్-సి.ఐ.టి.ఐ (హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) కార్యక్రమంలో భాగంగా, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కూకట్‌పల్లి జోన్ పరిధిలోని బాలానగర్ "వై" జంక్షన్ వద్ద మల్టీ-లెవల్ ఫ్లైఓవర్ రహదారి విస్తరణ పనులను ప్రారంభించారు. ప్రాజెక్ట్‌లో భాగంగా, ప్రతిపాదిత రహదారి విస్తరణ ఫ్లైఓవర్ నిర్మాణానికి అడ్డంగా ఉన్న దెబ్బతిన్న నిర్మాణాలను కూకట్‌పల్లి బస్ డిపో సమీపంలో ఈరోజు కూల్చివేశారు. పోలీసు శాఖ సంబంధిత విభాగాల సమన్వయంతో సిఎంసి అధికారులు ఈ చర్యలను విజయవంతంగా నిర్వహించారు. ప్రజలకు కలిగే అసౌకర్యాన్ని కనిష్ట స్థాయికి పరిమితం చేస్తూ, ప్రాజెక్ట్‌ను దశలవారీగా అమలు చేస్తూ సకాలంలో పూర్తి చేయడానికి కార్పొరేషన్ కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గి, ప్రయాణం సులభతరం అవుతుందని పేర్కొన్నారు.

# మేడిబావిలో పర్యటించిన మాజీ కార్పొరేటర్ సామల హేమ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: మేడిబావి సీతారాం నగర్ లో మాజీ కార్పొరేటర్ సామల హేమ పర్యటించారు. డ్రైనేజీ ఓవర్ ఫ్లో ఎక్కువగా ఉందని స్థానికులు మాజీ కార్పొరేటర్ సామల హేమ దృష్టికి తీసుకురాగా ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఇప్పటికే నూతన డ్రైనేజీ లైన్ పనులు జరుగుతున్నాయని ఆ కారణంగా కొంత సమస్య ఉందని తెలిపారు. ఈ విషయాన్ని జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లి డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకోగా డ్రైనేజీ లైన్‌కి నూతన ఛాంబర్ ఏర్పాటు చేయాలని మరియు ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోతుందని దాని వల్ల ఇబ్బంది అవుతుందని అన్నారు. అలాగే చెత్త బండి వాళ్ళతో ఇబ్బందిగా మారిందని దురుసుగా ప్రవర్తిస్తున్నారని తెలుపగా సబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ కుషాల్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ నిర్మాణంలో నాణ్యత పాటించాలి

### బీఆర్ఎస్ నేత తుపాకుల జనార్ధన్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సీసీ రోడ్ నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకు డు తుపాకుల జనార్ధన్ సూచించారు. మంగళవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు, మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్. జగదీష్ గౌడ్ సహకారంతో న్యూ విద్యానగర్ కాలనీ లో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా తుపాకుల జనార్ధన్ మాట్లాడుతూ మల్కా జిగిరి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏ సమస్య ఉన్న మాజీ కార్పొరేటర్ ఎన్. జగదీష్ గౌడ్ సహకారంతో వాటిని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి, పరి ష్కరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఈ నవీన్, కాలనీవాసులు నందిని, సుబ్బారావు,రజని,కృష్ణ కుమారి, అశోక్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రైడ్ ఆఫ్ భారత రత్న అవార్డ్ గ్రహీతకు సన్మానం



ఎర్రగడ్డ, మేజర్ న్యూస్.. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, శ్రీ ప్రగతీ ఫౌండేషన్ ఆద్వర్యంలో ఆదివారం రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎర్రగడ్డకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆ పార్టీ సికింద్రాబాద్ జిల్లా ఎస్సీ విభాగం కన్వీనర్ సులుగురు శివశంకర్‌ను ప్రైడ్ ఆఫ్ భారత రత్న అవార్డుతో సత్కరించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బాచుపల్లి మాజీ సర్పంచ్ ఆగం పాండు ముదిరాజ్ మంగళవారం శివశంకర్‌ను ఘనంగా సన్మాణించి అభినందనలు తెలిపారు. ఎర్రగడ్డలో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర కార్యదర్శి రాజేష్ సాహు, హస్తం పార్టీ నేతలు రంజిత్ గౌడ్, కమ్మెట రాజేష్ , సురేందర్, నవీన్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# ఏటీఏఈఈ చెస్ టోర్నమెంట్ విజయవంతం




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎర్రమంజిల్‌లోని ఇంజనీర్స్ భవన్‌లో రాష్ట్ర స్థాయి చెస్ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించబడింది.క్రీడలు మానసిక వికాసానికి, నిర్ణయ సామర్థ్యాన్ని పెంపొందించడానికి మరియు ఆరోగ్యకరమైన పోటీ భావనను అభివృద్ధి చేయడానికి ఎంతో ముఖ్యమని అసోసియేషన్ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ తెలిపారు. ఈ లక్ష్యంతోనే ఈ చెస్ పోటీలను నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.వివిధ ప్రభుత్వ విభాగాలకు చెందిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీలను ఉత్సాహంగా జరిపారు..పోటీలలో విజేతలైన ప్రతిభ, జ్ఞానదీప్తి, రాము, వివేక్ తదితరులకు అసోసియేషన్ అధ్యక్షుడు బండి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, కోశాధికారి సంతోష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ప్రదీప్ బహుమతులు అందజేశారు.

## నాలా పూడికతీత పనులను పరిశీలించిన ఉప కమిషనర్ చాముండేశ్వరి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదర్ నగర్ పరిధిలోని నందమూరి నగర్ కొనసాగుతున్న నాల పూడికతీత పనులను డీఈ మెయింటెనెన్స్ వర్క్ ఇన్‌స్పెక్టర్‌తో కలిసి ఆల్విన్ కాలనీ సర్కిల్ ఉప కమిషనర్ చాముండేశ్వరి (51) పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని సమీక్షించిన ఆమె, నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి నిల్వలు, డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.
పనులను వేగవంతంగా పూర్తి చేసి స్థానిక ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, నిర్లక్ష్యం ఎక్కడా సహించబోమని ఉప కమిషనర్ చాముండేశ్వరి హెచ్చరించారు.

# 2026-27కు 39 నూతన కోర్సులు

## తెలంగాణ ఉన్నత విద్యా మండలి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో 2026--27 విద్యా సంవత్సరానికి ప్రవేశపెట్టబోయే నూతన కోర్సులపై అవగాహన కార్యక్రమం టి సాట్ ద్వారా నిర్వహించబడింది. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి మాట్లాడుతూ, పబ్లిక్-ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ ద్వారా రూపొందించిన ఈ కోర్సులు భారీ పెట్టుబడులను ఆకర్షించి సుమారు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని తెలిపారు. మొత్తం 39 నూతన కోర్సులను ఏరోస్పేస్, డిఫెన్స్, ఫిన్‌టెక్, లైఫ్ సైన్సెస్ వంటి రంగాల్లో ప్రవేశపెడుతున్నట్లు వెల్లడించారు. ఇండస్ట్రీ అనుసంధానంతో ఇంటర్న్ షిప్‌లు, ప్రాక్టికల్ లెర్నింగ్‌కు ప్రాధాన్యత ఇస్తూ, ఐఐటి మద్రాస్ సహకారంతో ఏఐ ట్యూటర్స్ ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ఫ్లెక్సిబుల్ అకాడమిక్ పద్ధతిలో సర్టిఫికేట్ నుంచి ఆనర్స్ డిగ్రీ వరకు అవకాశాలు కల్పించనున్నారు. జూన్--జూలై 2026 నాటికి సిలబస్, ఫ్యాకల్టీ ట్రైనింగ్ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

# ధీర మహిళలకు సన్మానం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : గృహ హింసను తట్టుకుని పిల్లలకు కోసం నిల్చుని ధైర్యంగా జీవితాన్ని గడుపుతున్న ధీర మహిళలు, వీధి అనాధ బాలలు షెల్టర్ హోమ్స్‌లో విద్యాబుద్ధులు నేర్చుకుని ఎదగడం గొప్పవిషయం.అమనవేదిక ఓ ఎన్జీవో. వీధి బాలలకు, అనాధ బాలబాలికలకు, మోసపోయిన మహిళలకు ధైర్యాన్ని ఇచ్చి జీవితాన్ని ఇస్తున్నాయి. పీపుల్స్ కలెక్టివ్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ -పీసీపీసీ సంస్థ కరేజియస్ ఉమెన్,సెన్సిటివ్ మెన్-శీర్షికతో వుమెన్స్ డే బ్ోఃలింగంపల్లి ఎస్వీకే లో నిర్వహించారు. సంస్థ ప్రతినిధులు-అంబిక,క్రాంతికిరణ్, షకీల్,అనురాధ,జీ.జ్యోత్స్న.పీఓడబ్ల్యూ సంధ్య ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధీర మహిళలను, బాలికలను సత్కరించారు.

# ఫోర్త్ ఫేజ్ మసీదులో ఘనంగా ఇఫ్తార్ విందు

### రంజాన్‌లో దానం చేస్తే అల్లా అనుగ్రహం లభిస్తుందని భాషా



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని కేపీహెచ్‌బీ కాలనీ ఫోర్త్ ఫేజ్ మసీదులో భాషా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ విందులో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాషా మాట్లాడుతూ, రంజాన్ మాసంలో పదిమందికి భోజనం పెట్టడం, దానాలు చేయడం ద్వారా అల్లా అనుగ్రహం లభిస్తుందని తెలిపారు. అలాంటి సేవలు చేయువారికి మంచి ఆరోగ్యం, సంపద శుభాలు కలుగుతాయని అన్నారు. ఈ ఇఫ్తార్ విందుకు సుమారు 300 మంది హాజరై ఉపవాస విరమణ చేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అల్లా ఆశీర్వాదాలు కోరుకున్నారు.
ఈ కార్యక్రమంలో మసీదు పెద్దలు, మీడియా మిత్రులు, బంధు స్నేహితులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# సాహిత్య పురస్కారాలు ప్రదానం చేసిన సారస్వత పరిషత్తు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో విశేష కృషి అందిస్తున్న ఎనిమిది మంది ప్రముఖులకు తెలంగాణ సారస్వత పరిషత్తు మంగళవారం ధర్మనిధి సాహితీ పురస్కారాలు ప్రదానం చేసింది. పరిషత్తులోని డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఒక్కొక్కరికి 5000 రూపాయలు నగదు, జ్ఞాపిక, శాలువా, ప్రశంసా పత్రంతో ఘనంగా సత్కరించారు. డాక్టర్ తిరుమల శ్రీనివాసాచార్య ధర్మనిధి పురస్కారాన్ని మంచిర్యాలకు చెందిన గోపగాని రవీందర్ అందుకున్నారు. తిరుమల స్వరాజ్యలక్ష్మి ధర్మనిధి సాహిత్య పురస్కారాన్ని హైదరాబాద్ కు చెందిన శైలజా మిత్ర స్వీకరించారు. డాక్టర్ బి.ఎన్ శాస్త్రి ధర్మనిధి సాహిత్య పురస్కారాన్ని నిర్మల్ కు చెందిన డా.తుమ్మల దేవరావు అందుకున్నారు. ఆచార్య మడుపు కులశేఖర రావు ధర్మనిధి సాహిత్య పురస్కారాన్ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు డాక్టర్ చీదెళ్ళ సీతాలక్ష్మి అందుకున్నారు. బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు నారపరాజు రామచంద్ర రావు మాతృమూర్తి రాఘవ సీత పేరుతో నెలకొల్పిన ధర్మనిధి సాహిత్య పురస్కారాన్ని నిజామాబాద్ కు చెందిన డాక్టర్ కాసర్ల నరేష్ రావు అందుకున్నారు. బూర్గుల రంగనాథరావు ధర్మనిధి సాహిత్య పురస్కారాన్ని సూర్యాపేటకు చెందిన పెద్దిరెడ్డి గణేష్ అందుకున్నారు. పరిషత్తు ఏటా రెడ్డి ల్యాబ్స్ అధినేత కీర్తిశేషులు డాక్టర్ కే అంజిరెడ్డి పేరుతో అందజేస్తున్న ధర్మనిధి పురస్కారాన్ని ఈ సంవత్సరం వరంగల్ కు చెందిన భండారు విజయ అందుకున్నారు. తిరుకోవెల్ శ్రీలక్ష్మి ధర్మనిధి సాహిత్య పురస్కారాన్ని వనపర్తి జిల్లా కొల్లాపూర్ కు చెందిన వేదార్థం మధుసూదన శర్మ అందుకున్నారు. బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సారస పరిషత్తు మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని అభినందించారు.పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య స్వాగతం పలికారు. డాక్టర్ తిరుమల శ్రీనివాసా చార్య, బి. గోపాలకృష్ణ, మడుపు ప్రభాకర్ రావు అతిథులుగా పాల్గొన్నారు.కార్యక్రమ సమన్వయకర్త రింగు రామ్మూర్తి పురస్కార గ్రహీతలను పరిచయం చేశారు.

# నిస్వార్థ ప్రజాసేవకుడు మద్దికాయల ఓంకార్

## రవీంద్ర భారతిలో కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శతజయంతి వేడుకలు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 17 : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, మాజీ శాసనసభ్యులు, ఎంసిపిఐ (యూ) వ్యవస్థాపక నేత అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శతజయంతి వేడుకలు రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళ శిశు సంక్షేమ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) పాల్గొని ఓంకార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఓంకార్ చట్టసభల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. ఉద్యమాలు, క్రమశిక్షణ, ప్రజాసేవ వంటి విలువలను ఓంకార్ నుంచి తాను నేర్చుకున్నానని వెల్లడించారు. ప్రజల కోసం నిరంతరం కృషి చేశారని, ఆయనలేని లోటు నర్సంపేటకే కాకుండా యావత్ తెలంగాణకే తీరని లోటుగా మిగిలిందన్నారు. ఆరు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఎలాంటి ఒత్తిడులకు లొంగకుండా రాజకీయాలకు విలువలు అద్దిన రాజకీయ దురంధరుడని కొనియాడారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ చట్టసభల్లో గళం వినిపించిన నిస్వార్థ ప్రజాసేవకుడిగా ఓంకార్ నిలిచారని చెప్పారు. అలాంటి గొప్ప నాయకుడి చరిత్రను భవిష్యత్తు తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి సీతక్క అభిప్రాయపడ్డారు.అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్‌పై దాడులు చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక దేశాధినేతను హతమార్చే హక్కు అమెరికాకు ఎవరిచ్చారని ఆమె ప్రశ్నించారు. ఇరాన్ పై దాడిని కూడా ఖండించలేని పరిస్థితుల్లో భారత దేశ ప్రభుత్వం ఉందని విమర్శలు గుప్పించారు. ఇలాంటి పరిస్థితుల్లో మన దేశం మౌనం వహించడం సరైంది కాదన్నారు .ఎంసిపిఐ (యూ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి అధ్యక్షుడిగా జరిగిన కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ , సిపిఎం శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు , పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు పాల్గొని ప్రసంగించారు.

# గ్రామీణ వైద్యుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

## అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ డిమాండ్



హిమాయత్‌నగర్ , మేజర్ న్యూస్: నిత్యం గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు అందుబాటులో ఉండి రాత్రనక పగలనక ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యుల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు ప్రభుత్వం త్వరలో చొరవ చూపి ముందుకు రావాలని తెలంగాణ అనుభవ వైద్యుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో తెలంగాణ అనుభవ వైద్యుల సంఘాల సమైక్య రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్ఎంపీ, పిఎంపీలపై ఎస్ ఓటీ దాడులను వెంటనే నిలిపివేయాలని, సీఎం రేవంత్ రెడ్డి వెంటనే ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆర్ఎంపి పిఎంపిలకు పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు జారీ చేయాలన్నారు. జీవో 1273 ప్రకారం శిక్షణ ఇచ్చిన ఆర్ఎంపి, పిఎంపీలకు అందరికీ పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్ మంజూరు చేయాలన్నారు. ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ఎంపి, పీఎంపీలపై పెట్టిన 600 కేసులను బేశరతుగా రాష్ట్ర ప్రభుత్వం ఎత్తివేయాలన్నారు. ఆర్ఎంపీ, పిఏంపిలపై కేసులు పెడతామని బెదిరిస్తూ లక్షలాది రూపాయలు లంచాలు తీసుకుంటున్న అధికారులపై వెంటనే క్రిమినల్ కేసులు పెట్టి ఉద్యోగాల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. గతంలో సాధించుకున్న జీవోలు అమలు కోసం ఆర్ఎంపీ, పీఎంపీ సంఘాలు ఫెడరేషన్ తో కలిసి రావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులగం మోహన్, ఉపాధ్యక్షులు తన్నీరు సత్యనారాయణ, పిట్టల నాగేశ్వరరావు, కోశాధికారి లెక్కల నగేష్, కార్యదర్శి గాదాసు శంకరయ్య, రంగు రవీందర్, అనంతరావు వెంకటాచారి, భరత్, నారిపోగు సుదర్శన్, దత్తూరి నవీన్ కుమార్, మద్దూరి శ్రీనివాస్, మిద్దె వెంకటేష్, బత్తిని మురళి గౌడ్, కేశముని కృష్ణ, అనంతోజు వెంకటేశ్వర్లు, సిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది సందర్భంగా దుస్తులు పంపిణీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరికి చెందిన సురభి వారధి ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ ఎం.బి.ఆర్. కామేశ్వరరావు నేతృత్వంలో మంగళవారం సాయంత్రం దూద్ బౌలిలో ఉన్న ఆశ్రిత ఉమెన్స్ హాస్టల్ లో నివసిస్తున్న 56 మంది ఆడపిల్లలకు ఉగాది సందర్భంగా రూ. 20,000 ఖర్చుతో 56 జతల బట్టలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా లో స్థిరపడిన చిల్లర వెంకటేశ్వర్లు అందజేసిన రూ 20 వేల ఆర్థిక సహాయంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన చెప్పారు. హాస్టల్ ఇన్‌చార్జ్ శ్రీజ, స్వాతి, శేఖర్‌ల పర్యవేక్షణలో దుస్తులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సురభి వారధి ఫౌండేషన్ ప్రతినిధి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మార్చ్ 21న జరుగబోయే బిజెపి ప్రశిక్షణ తరగతుల సమీక్షా సమావేశం




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన పరిధిలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మార్చ్ 21, 22 తేదీలలో కెఐఎంటి ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరుగనున్న పార్టీ ప్రశిక్షణ తరగతుల సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు నందికొండ గీతారెడ్డి, డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ప్రశిక్షణ తరగతుల కార్యక్రమం, పార్టీ సిద్ధాంతాలు,కార్యాచరణ, భవిష్యత్ కార్యక్రమాలపై మార్గదర్శనం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బొమ్మ రఘురామ్‌నేత, భూపాల్‌రెడ్డి, శ్రీధర్‌రావు, గంగం ప్రేమ్‌నాద్, విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, జైపాల్‌రెడ్డి, రవిశంకర్, మహేష్‌గౌడ్, శ్రీనివాస్‌శర్మ, వెంకట్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నగేష్, దేవిక, కాంతారావు, ప్రభాకర్ యాదవ్, నరసింహరెడ్డి, మహిపాల్‌రెడ్డి, గోపి, శ్రీనివాస్‌రావు, కిషోర్‌కుమార్, విజయ్, సురేష్ కుమార్, దుర్గాప్రసాద్, శశి, హరి, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# బాటసారులకు చల్లని మజ్జిగ పంపిణీ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకృష్ణ గోపాల్ సేవా సమితి నిత్య సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం పాదాచారులు, కాలనీల వాసులకు చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. తమ సేవా సమితి నిత్య మాధవ సేవలో పని చేస్తోందని, భవిష్యత్తులో ఎండలు పెరిగె కొద్ది ఈ సేవను వివిధ ప్రాంతాలలో ప్రారంభిస్తామని సేవా సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్ తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి సచిన్ అగర్వాల్, కోశాధికారి కుష్ అగర్వాల్, ఈసి సభ్యులు సునీల్ దారాడే, సురేష్ ధావలే, కె. నాగ్‌నాద్ పాల్గొన్నారు. తీరికలేని షెడ్యూల్‌లో కూడా తమ సంస్థకు సమయం కెయించిన నరోత్తమ్‌కుమార్‌కు ఈ సందర్భంగా సేవా సమితి ప్రతినిధులు ధన్యావాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

## ఆసిఫ్‌నగర్ మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన నాంపల్లి నియోజకవర్గం బి.జె.పి. నేతలు



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ, మేజర్‌న్యూస్‌: రాష్ట్ర బి.జె.పి. కమిటీ పిలుపు మేరకు, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరి స్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని ,పెండిం గ్‌లో ఉన్న పెన్షన్లు,రేషన్ కార్డులను వెంటనే లబ్ధిదారులకు అందజేయాలంటూ మంగళవారం విజయనగర్‌కాలనీలోని ఆసిఫ్‌నగర్ మండల కార్యాలయంవద్ద నిరసనను వ్యక్తంచేసి,అనంతరం నాంపల్లి నియోజకవర్గంకు చెందిన బి.జె.పి. నేతలు దేవర వంశీ,రాహుల్ చంద్ర,సందీప్,రవి,కొల్లూరు పవన్‌కుమార్,అనిల్,ముఖేష్,విజయ్ ఆనంద్, ధీరజ్‌లుకల్పి మండల తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతికి వినతిపత్రం అందజేశారు.

## సాయి పారెంటరల్స్ లిమిటెడ్ ఐపిఒ కోసం ఆర్‌హెచ్‌పి దాఖలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రతి షేర్‌కు 372, 392 ధర బ్యాండ్ నిర్ణయం. వివిధ ఔషధ తయార రంగంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న సాయి పారెంటరల్స్ లిమిటెడ్ (ఎస్‌పిఎల్) సంస్థ తన ప్రతిపాదిత ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపిఒ) కోసం మార్చి 16న రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (ఆర్‌హెచ్‌పి) ని హైదరాబాద్‌లోని రిజిస్టర్ ఆఫ్ కంపెనీస్ (ఆర్‌ఒసి), సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఎస్ఇబిఐ) వద్ద దాఖలు చేసినట్లు ప్రకటించింది. ఈ ఐపిఒలో2,850 మిలియన్ వరకు కొత్త షేర్ల ఇష్యూ, 31,57,880 ఈక్విటీ షేర్ల వరకు ఆఫర్ ఫర్ సేల్ ఉంటుంది. కంపెనీ తన షేర్లను ఎన్ఎస్ఇ, బిఎస్ఇ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో లిస్ట్. ఇష్యూ వివరాలు -ఆఫర్ పీరియడ్: మంగళవారం మార్చి 24,శుక్రవారం మార్చి 27-ఫ్రెష్ ఇష్యూ: 2,850 మిలియన్-ఆఫర్‌సేల్: 31,57,880 షేర్లు, -ఫేస్ వ్యాల్యూ: 5,-బిఆర్‌ఎల్‌ఎమ్ అరిహంట్ కేపిటల్ మార్కెట్స్ లిమిటెడ్,- రిజిస్ట్రార్: బిగ్‌షేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్,-క్యూఐబి షేర్లు: గరిష్టంగా 50శాతం,-రిటైల్ షేర్లు: కనిష్టంగా 35శాతం, ధరబ్యాండ్: 372,392 గమనిక ఆఫర్ ఫర్ సేల్‌లో ప్రమోటర్లు లేదా ప్రమోటర్ గ్రూప్ సభ్యులు పాల్గొనడం లేదు. చైర్మన్, డైరెక్టర్ వ్యాఖ్యలు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ కెకె మాట్లాడుతూ " మా ప్రయాణం ఒక స్పష్టమైన దృష్టితో కొనసాగుతోంది - ఇన్నోవేషన్ ఆధారిత, ఐపి-లీడ్ ఫార్మాస్యూటికల్ సంస్థగా ఎదగడం. ఈ ఐపిఒ మా సంస్థ అభివద్ధిలో ఒక కీలక మైలురాయి. ఇది మా వ్యూహాత్మక లక్ష్యాలను వేగవంతం చేయడానికి సహాయపడుతుంది. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను గ్లోబల్ ఫార్ములేషన్ వ్యాపార విస్తరణకు, అలాగే సిడిఎంఒ (కాంట్రాక్ట్ డెవలప్‌మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరిగ్ ఆర్గనేజేషన్) సామర్థ్యాలను పెంచడానికి వినియోగించుకుంటామన్నారు.మా అంతర్జాతీయ విస్తరణలో భాగంగా, ఆస్ట్రేలియాలోని నోమ్డ్ ఫార్మాస్యూటికల్స్‌ను కొనుగోలు చేయడం ద్వారా కొత్త మార్కెట్‌లలో ప్రవేశించగలుగుతున్నామన్నారు. ఇది మా గ్లోబల్ ప్రెజెన్స్‌ను బలోపేతం చేస్తుంది. సాయి పారెంటరల్స్ లిమిటెడ్ గురించి: సాయి పారెంటరల్స్ లిమిటెడ్ ఒక విభిన్న ఔషధ తయారీ సంస్థ. ఇది పరిశోధన, అభివృద్ధి, తయారీ రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తుంది. కంపెనీ రెండు ప్రధాన విభాగాల్లో పనిచేస్తుంది.-బ్రాండెడ్ జెనరిక్ ఫార్ములేషన్స్ - సిడిఎంఒ సేవలు ఇది స్టెరైల్ ఇంజక్టబుల్స్, ఓరల్ సాలిడ్స్, లిక్విడ్స్, టాపికల్స్ ఫార్ములేషన్స్ వంటి విభిన్న ఉత్పత్తులను అందిస్తుంది. భారతదేశంలో 5 తయారీ యూనిట్లు ఉండగా, జిఎంపి, డబ్ల్యుహెచ్ఒ-జిఎంపి, టిజిఎ (ఆస్ట్రేలియా) పిక్‌వంటి అంతర్జాతీయ ప్రమాణాలు పొందాయి. అదనంగా, ఆస్ట్రేలియాలోని ఆడెలైడ్‌లో కొత్త తయారీ యూనిట్ అభివృద్ధి జరుగుతోంది. మరిన్ని వివరాలకు సంప్రదించడానికి రూపేష్ +91761053361

## మిస్ ఇన్ఫినిటీ ఆఫ్ ఇండియా 2026 కిరీటాన్ని గెలుచుకున్న దీప్తి శ్రీరంగం




హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దీప్తి శ్రీరంగం మిస్ ఇన్ఫినిటీ ఆఫ్ ఇండియా నిర్వహించిన పోటీలో ప్రతి ష్టాత్మకమైన మిస్ ఇండియా కిరీటాన్ని గెలుచుకుంది. 7 సంవత్సరాల కఠిన శ్రమ, పట్టుదల తర్వాత ఆమె ఈ విజయాన్ని సాధించడం విశేషం. దేశవ్యాప్తంగా 500కి పైగా పోటీదారులు పాల్గొన్న ఈ పోటీలో దీప్తి విజేతగా నిలవడం గొప్ప గౌరవంగా భావిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సంగీత దర్శకుడు కోటి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. పోటీకి జ్యూరీ సభ్యులుగా ప్రముఖ హీరోయిన్లు మౌనిక కలాపాల, నక్ష శరన్, డా. అక్షయ, ప్రణావ్ జవహర్ పాల్గొని అభ్యర్థుల ప్రతిభను విశ్లేషించారు. దీప్తి విజయంతో ఆమె పట్టుదల, కృషి, లక్ష్యసాధనకు ఒక గొప్ప ఉదాహరణగా నిలిచింది. షో ఆర్గనైజర్స్ మాట్లాడుతూ మహిళా సాధికారత, ఆత్మవిశ్వాసం మరియు భారతదేశ ఐక్యతకు ప్రతీకగా ఈ ఫ్యాషన్ షో నిర్వహించాము, ప్రతి ఫైనలిస్ట్ తమ రాష్ట్రపు సంస్కృతి, సంప్రదాయం మరియు ప్రత్యేకతను ప్రతిబింబిస్తూ పోటీలో పాల్గొనటం చాలా గొప్పగా అనిపించింది. అతిథిగా హాజరైన కోటి మాట్లాడుతూ మహిళా అంటేనే అందం అలాంటి మహిళలు వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొని వాళ్ళ సంస్కృతికి తగినట్టు వేషధారణలో ఫ్యాషన్ షో లో పాల్గొనడం చాలా గొప్పగా అందంగా అనిపించిందని తెలియజేసారు.

## ఉప కమిషనర్ చాముండేశ్వరి పర్యవేక్షణలో పారిశుద్ధ్య చర్యలు ముమ్మరం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆల్విన్ కాలనీ సర్కిల్ ఉప కమిషనర్ శ్రీమతి చాముండేశ్వరి వెంకటేశ్వర నగర్ కాలనీలో నివాసుల సంక్షేమ సంఘం (ఆర్‌డబ్ల్యూఏ) ప్రతినిధులతో చెత్త పేరుకుపోయే సున్నిత ప్రదేశం నిర్మూలన అంశంపై చర్చించారు. నిర్మూలన అనంతరం ఆ ప్రదేశంలో మళ్లీ చెత్త పేరుకుపోకుండా ఉండేందుకు కంచె (ఫెన్సింగ్) ఏర్పాటు చేయాలని స్థానికులు ప్రణాళిక రూపొందించారు. ఈ సందర్భంగా సంబంధిత ఘన వ్యర్థ నిర్వహణ విభాగం డీఈ శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్లతో కలిసి ఆ ప్రదేశాన్ని ఉప కమిషనర్ స్వయంగా పరిశీలించారు. శాశ్వత పరిష్కారం దిశగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం వివేకానంద నగర్‌లో పారిశుధ్య పరిస్థితులను తనిఖీ చేసిన ఆమె, ఎక్కడా నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు. కాలనీల్లో శుభ్రత ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి స్పష్టమైన సూచనలు చేశారు.

# కూకట్‌పల్లిలో కోటి రూపాయల దోపిడీ కేసు ఛేదన

### 24 గంటల్లోనే నిందితుల అరెస్ట్ - బాధితుడే కుట్రలో భాగం



కూకట్ పల్లి: కూకట్ పల్లి పరిధిలో జరిగిన కోటి రూపాయల దోపిడీ కేసును పోలీసులు వేగంగా ఛేదించారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, దోపిడీ సొమ్ములో రూ.77 లక్షలకు పైగా నగదును స్వాధీనం చేసుకున్నారు. కూకట్‌పల్లి జోన్ డీసీపీ రీతీరాజ్ తెలిపిన వివరాల ప్రకారం, మోటార్‌సైకిలిస్టుల నుంచి భారీ మొత్తంలో డబ్బు దోచుకున్న గ్యాంగ్‌ను 24 గంటల్లోనే పట్టుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో ఒమర్ షరీఫ్, హౌస్ సద్దాం, హమీద్, ఖుస్రుద్దీన్ ఉన్నారు. ఈ కేసులో కీలక మలుపుగా, బాధితుడిగా చెప్పుకున్న ఖుస్రుద్దీన్ స్వయంగా ఈ దోపిడీకి కుట్ర పన్నినట్లు విచారణలో తేలింది. హవాలా డబ్బుపై కన్నేసి ముందుగానే ప్లాన్ చేసి నాటకం ఆడినట్లు పోలీసులు వెల్లడించారు.ఖుస్రుద్దీన్ నగదు తీసుకుని వెళ్తున్న సమయంలో, మూడు బైక్‌లపై వచ్చిన నిందితులు పిల్లర్ నంబర్ 836 వద్ద అతడిని వెంబడించారు. అనంతరం కళ్లలో మిరపపొడి చల్లి, అతను ప్రయాణిస్తున్న వాహనం బస్సును ఢీకొట్టేలా చేసి కిందపడేశారు. ఆ తర్వాత నగదు ఉన్న కాటన్ బాక్స్‌ను దోచుకుని పరారయ్యారు.ఘటన సమయంలో అక్కడుగా వెళ్తున్న కూకట్‌పల్లి కానిస్టేబుల్ సమాచారం ఇవ్వడంతో పోలీసులు వెంటనే స్పందించారు. ఘటన స్థలానికి చేరుకుని బాధితులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిందితులు పరారయ్యే క్రమంలో ఒక హోండా యాక్టివా వాహనాన్ని అక్కడే వదిలి వెళ్లడం కీలక ఆధారంగా మారింది. ఆ వాహనం ఒక మహిళ పేరిట నమోదు కాగా, దాన్ని బహదూర్‌పురకు చెందిన సోహెల్ వాడుతున్నట్లు గుర్తించారు. అతని మొబైల్ సిగ్నల్ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో లభించడంతో, పోలీసులు అక్కడికి చేరుకుని సోహెల్‌తో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులు లక్నోకు పారిపోవడానికి ప్రయత్నిస్తున్న సమయంలోనే వారిని ఎయిర్‌పోర్ట్‌లో అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఇంకా ఐదుగురు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సీసీటీవీ ఫుటేజ్, టెక్నికల్ ఎవిడెన్స్ ఆధారంగా కూకట్‌పల్లి పోలీసులు, బాలానగర్ సీసీఎస్‌తో కలిసి సంయుక్త ఆపరేషన్ నిర్వహించి వేగంగా కేసును ఛేదించారు.

## సైబరాబాద్ పోలీస్ డ్యూటీ మీట్‌లో సత్తా చాటిన కానిస్టేబుల్ అశోక్‌సీపీ, డీసీపీ చేతుల మీదుగా పురస్కారం




కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ఇటీవల నిర్వహించిన సైబరాబాద్ పోలీస్ డ్యూటీ మీట్లో బాలానగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ అశోక్ అద్భుత ప్రతిభ కనబరిచారు. వివిధ విభాగాల్లో తన నైపుణ్యాన్ని చాటుకుని తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.మంగళవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీ డా. రమేష్ రెడ్డి, కానిస్టేబుల్ అశోక్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఆయన ప్రతిభను కొనియాడుతూ నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ డీసీపీ ముత్యం రెడ్డి, సీటీసీ ఏసీపీ గంగారాం తదితరులు పాల్గొన్నారు.అనంతరం బాలానగర్ సీఐ నర్సింహా రాజుతో కలిసి కానిస్టేబుల్ అశోక్, బాలానగర్ జోన్ డీసీపీ రితి రాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీసీపీ నగదు పురస్కారం అందించి కీలక సూచనలు చేశారు.. పోలీసులు ఎప్పటికప్పుడు మారుతున్న కాలానికి అనుగుణంగా తమ వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి. విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసినప్పుడే ఉత్తమ ఫలితాలు వస్తాయి. నేర పరిశోధనలో ప్రతిభ చూపిన వారిని గుర్తించి గౌరవించడం వల్ల, తోటి సిబ్బందిలో కూడా ఉత్సాహం పెరుగుతుందని డిసిపి అభిప్రాయపడ్డారు.

# తపాల శాఖ సిబ్బంది నుండి ఆల్ ఇండియా ఖోఖో పోటీలలో స్థానం

### యువకున్ని అభినందించిన ఉన్నతధికారులు



ఎర్రగడ్డ, మేజర్ న్యూస్.. ఇంటింటికి తిరిగి మెయిల్ డెలివరీ చేసే యువకుడు ఆల్ ఇండియా ఖోఖో పోటీలలో పాల్గొను జట్టులో స్థానం పొందడంపై పోస్టల్ శాఖ ఉన్నతధికారులు హర్షం చేస్తున్నారు. ఫిబ్రవరి 25న ఎల్‌బీ స్టేడియంలో జరిగిన ఖోఖో టీం ట్రయల్స్ పోటీలో సనత్‌నగర్ పోస్ట్ ఆఫీసులో మెయిల్ డెలివరీ డ్యూటీ చేస్తున్న డీ.తరుణ్ ఉత్తమ ఆట పటిమను ప్రదర్శించి సెలెక్టర్ల మన్ననలు పొందడంతో పాటు ఆల్ ఇండియా నేషనల్ సర్వీసెస్ ఖోఖో జట్టులో స్థానం సంపాదించాడు. ఈ మేరకు తపాలా శాఖ హైదరాబాద్ డివిజన్ ఉన్నతధికారులు, సిబ్బంది తరుణ్‌ను అభినందించారు. క్రిడలపై ఉన్న మక్కువ కారణంగా డ్యూటీ చేస్తు సమయం ఉన్నప్పుడు ఖోఖో ఆటలో మెళకువలు నేర్చుకొని జాతీయ స్థాయిలో జరుగుతున్న పోటీలో పాల్గొంటున్న తరుణ్ ఎంతో అభినందనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫోస్టల్ శాఖ ఏసీపీ శ్రీనివాస్, సనత్‌నగర్ పోస్ట్ మాస్టర్ గోవిందరావు, ఐడీసీ ఇన్‌చార్జ్ రమేష్ , హెడ్ పోస్ట్ మ్యాన్ లచ్చిరామ్, సిబ్బంది పాల్గొన్నారు.

## గీతంకు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు అవార్డు




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : స్థిరమైన మద్దతు, నిస్వార్థ నిబద్ధతకు గుర్తింపుగా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సత్కరించింది. ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి చేతుల మీదుగా ఈ అవార్డు, జ్ఞాపికను గీతం హైదరాబాద్ రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మకు మంగళవారం అందజేశారు.హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అందిస్తున్న ఉదార విరాళాలు, స్థిరమైన మద్దతును ప్రశంసిస్తూ ఈ అవార్డు ప్రదానం చేశారు. ప్రశంసా పత్రంలో గీతం యొక్క నిస్వార్థ సేవా భావం, నిరుపేదల జీవితాలలో సానుకూల మార్పు తీసుకురావడంలో దాని పాత్రను ప్రత్యేకంగా ప్రస్తావించారు. సమాజానికి స్ఫూర్తినిచ్చే విధంగా గీతం చేస్తున్న సేవలను ట్రస్టు అభినందించింది.

గత నాలుగేళ్లుగా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో గీతంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో కరుణ, సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తి పెంపొందుతోంది. రక్తదానం ప్రాణరక్షకమని తెలియజేస్తూ, మరింత మంది ముందుకు రావడానికి ప్రేరణ కలిగిస్తున్నారు.ఈ సందర్భంగా గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, ఆతిథ్య విభాగం--క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, గీతం డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. ఇటువంటి సేవా కార్యక్రమాలను కొనసాగించేందుకు తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

## బండి రమేష్ పాదయాత్రలో హామీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక నాయకులతో కలిసి ఇంద్రానగర్‌లో పాదయాత్ర నిర్వహించారు. ఇటీవల ముఖ్యమంత్రి కూకట్‌పల్లి పర్యటన సందర్భంగా స్థానికులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా, ఆయన ఆదేశాల మేరకు బండి రమేష్ బస్తీలో పర్యటించి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ, తాగునీరు, రహదారుల సమస్యలను వివరించారు. కొత్తగా విద్యుత్ మీటర్లు ఇవ్వడం లేదని కూడా విన్నవించారు. డ్రైనేజీ పైపులైన్ పనులకు గతంలోనే అనుమ తులు వచ్చినప్పటికీ మధ్యలోనే పనులు ఆగిపోయాయని తెలిపారు.దీనిపై స్పందించిన బండి రమేష్ మాట్లాడుతూ , అనుమతులు ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను తక్షణమే పరిష్కరించాలని స్పష్టం చేశారు. అదేవిధంగా, ఈ బస్తీతో పాటు ఐడీపీఎల్‌కు చెందిన భూములను కొందరు కబ్జా చేసి విక్రయిస్తున్నారని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన స్పందిస్తూ, ఐడీపీఎల్ భూముల కబ్జాపై ప్రభుత్వం ఇప్పటికే విచారణ చేపట్టి ందని తెలిపారు. విచారణ పూర్తయిన వెంటనే, ఎవరైనా సరే పార్టీలకు అతీత ంగా కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కబ్జా చేసిన భూములను తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మధు గౌడ్, సోను, పులి శివ గౌడ్, మధు, నరేం దర్, తిరుపతయ్య, సత్యం, శంకర్ గౌడ్, ఏ రాజు, బి రాజు తదితరులు పాల్గొన్నారు.

## వైఎంసిఏ ఫుట్‌పాత్‌లపై జోరుగా విందు భోజన శాలలు

● పట్టించుకోని జిహెచ్‌ఎంసి అధికారులు ● కళాశాలల విద్యార్థినీలకు తీవ్ర ఇబ్బందులు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : జిహెచ్‌ఎంసి లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన ఫుట్పాత్ లు నేడు ఫుడ్ కోర్టుల వశం అవుతున్నాయి. పలువురు వ్యాపారులు వై ఎం సి ఏ చౌరస్తాలో ఫుట్పాత్ ల పైన పర్మినెంట్ విందు భోజనశాలలు ఏర్పాటు చేసుకున్నారు. మధ్యాహ్న సమయంలో ఈ భోజన శాలల వద్ద ఆటోలు ఆగే తీరు రోడ్డుకు రెండు వైపులా రైలు బండిని తలపిస్తుంది. ఇక్కడే నిర్మించిన బస్ షెల్టర్ సైతం వారి ఆధీనంలో ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గం లో రెడ్డి మహిళా కళాశాల, ఇతర ప్రైవేటు కళాశాలలు ఉండడంతో విద్యార్థినిలతో చాలా రద్దీగా ఉంటుంది. బస్ కోసం వెయిట్ చేస్తున్న విద్యార్థినీ లు వీరి నుంచి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిహెచ్‌ఎంసి అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఫుట్పాత్ లు వ్యాపార కేంద్రాలుగా వారి అసలు ఉద్దేశం పక్కదారి పడుతుంది . ఇప్పటికైనా అధికారులు కండ్లు తెరిచి, తక్షణమే ఫుట్పాత్ లను రక్షించాలని పలువురు కోరుతున్నారు. కాసుల కమిషన్ కోసం స్థానిక నాయకులు, పలువురు అధికారులు ఈ అక్రమ భోజనశాలలకు అండగా నిలుస్తున్నట్లు చర్చించుకుంటున్నారు.

## బీఆర్ఎస్ నుంచి పోటీచేసిన ప్రతి ఒక్కరూ

### నార్కోటిక్స్ డ్రగ్స్ పరీక్షలకు సిద్ధం కావాలి

### పులిపాటి రాజేశ్ కుమార్ డిమాండ్



చార్మినార్, మేజర్ న్యూస్: గత ఎన్నికల్లో బీఆర్ఎస్ బీఫాం నుంచి పోటీ చేసిన ప్రతి ఒక్క అభ్యర్థి నార్కోటిక్స్ డ్రగ్స్ పరీక్షలకు సిద్దం కావాలని ఆ పార్టీ నాయకత్వానికి కాంగ్రెస్ పార్టీ బహదూర్ పురా అసెంబ్లీ అభ్యర్థి పులిపాటి రాజేశ్ కుమార్ సవాల్ విసిరారు. తాజాగా జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శాసనమండలిలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుతున్న సందర్భంలో బిఆర్ఎస్ నాయకులు చేసిన సవాల్ ని స్వీకరిస్తూ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ బి ఫారం పై పోటీ చేసిన ప్రతి సభ్యునికి నర్కోటిక్ డ్రగ్స్ పరీక్షలు చేయించడానికి తీసుకొస్తా అని గులాబీ నేతల సవాల్ ని స్వీకరించారని ఆయన పేర్కొన్నారు. గత 2023 సర్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బి ఫారం పై పోటీ చేసిన తాను కూడా మహేష్ కుమార్ గౌడ్ మాటకు కట్టుబడి నార్కోటిక్స్ డ్రగ్స్ పరీక్షలకు సిద్ధంగా ఉన్నానని పత్రిక ముఖంగా చెబుతున్నానని పులిపాటి రాజేశ్ కుమార్ పేర్కొన్నా రు. మరి మా పార్టీ అధ్యక్షుడికి సవాల్ విసిరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కూడా వారి పార్టీ బి ఫారం పై పోటీ చేసిన ప్రతి నాయకుడు నార్కోటిక్స్ డ్రగ్స్ పరీక్ష చేయించాలని పులిపాటి రాజేశ్ కుమార్ డిమాండ్ చేశారు.

## నిలోఫర్ ఆసుపత్రిలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ ఫ్యాకల్టీపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః రెడ్‌హిల్స్‌లోని నిలోఫర్ ఆసుపత్రిలో మంగళవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. జి. విజయ్‌కుమార్ పర్యవేక్షణలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ ఫ్యాకల్టీపై హెచ్.ఐ.వి./ఏయిడ్స్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రత్యేకంగా హెచ్.ఐ.వి.,ఏయిడ్స్ నివారణ,నిర్ధారణ,చికిత్సకు సంబంధించిన తాజా సమాచారాన్ని అందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. జి. విజయ్‌కుమార్ తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమానికి సుమారు 150 మంది పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు, 20 మంది ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులందరు ఎంతో ఉత్సాహంతో పాల్గొనడంవల్ల,ఈ కార్యక్రమంవల్ల విద్యార్థులకు పూర్తి అవగాహన కలిగించినట్లు అయిందని సూపరింటెండెంట్ డా. విజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాట్కో ట్రైయినెడ్ ఫ్యాకల్టీ సభ్యులు డా. అపర్ణ, డా. ప్రీతి నాగరాజ్, డా. సుచిత్ర, డా. వేణు,డా. మాధురిలు పాల్గొని విద్యార్థులకు ఈ వ్యాధి గురించి తగిన అవగాహన కల్పించగా, ఈ కార్యక్రమం డా. పి. రాఘవ,డా. చంద్రయ్య,ప్రొ. అండ్ హెచ్.ఓ.డి. పిడియాట్రిక్ డా. జి. విజయ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ పిడియాట్రిక్ సెంటర్ ఆఫ్ ఏక్సలెన్స్ నిలోఫర్ ఆసుపత్రి కిశోర్,సాసెప్ కోఆర్డినేటర్ అండ్ సిబ్బంది ఆఫ్ పిసిఓఈ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాన్స్‌జెండర్ల రౌండ్ టేబుల్ సమావేశం




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : 2026 ట్రాన్స్‌జెండర్ బిల్లును వెంటనే వెనక్కు తీసుకోవాలని ట్రాన్స్‌జెండర్స్ కోరారు. బాగ్‌లింగంపల్లి ఎస్వీకేలో తెలంగాణ ట్రాన్స్‌జెండర్ పీపుల్స్ అసోసియేషన్ రౌండ్ టేబుల్ సమావేశం,చర్చా కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రజాసాంస్కృతిక కేంద్రం భూపతి వెంకటేశ్వర్లు ఈ సభను సమన్వయం చేసారు. మోనాలిసా, రచన, రింకు, పప్పీ, సోనా, అక్షర, నిత్య, వాసవి, శృతి, సిల్క్, అప్పు, అభి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారికి మెమోరాండం



కొంపల్లి మేజర్ న్యూస్ : దుండిగల్ సర్కిల్ పరిధిలోని గండిమైసమ్మలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి అధ్యక్షతన మంగళవారం మండల రెవెన్యూ అధికారికి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్ విడుదల, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకాలు, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం వంటి హామీలు ఇంకా అమలు కాలేదని విమర్శించారు. బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో సెట్‌బ్యాక్ ప్రాంతంలో, పార్క్ స్థలంలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపిస్తూ, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా అక్కడ నిర్మిస్తున్న చర్చ్ నిర్మాణం కోర్టు ఆదేశాలకు విరుద్ధమని పేర్కొన్నారు. గతంలో కేవలం తాత్కాలికంగా షామియానా వేసుకుని కార్యక్రమాలు మాత్రమే నిర్వహించాలని కోర్టు సూచించినప్పటికీ, ప్రస్తుతం శాశ్వత నిర్మాణాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు, డిప్యూటీ కమిషనర్ వెంటనే జోక్యం చేసుకుని అక్రమ నిర్మాణాలను తొలగించాలని బీజేపీ దుండిగల్ మున్సిపల్ కమిటీ కోరింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డి. విగ్నేశ్వర చారి, రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు, సెన్సార్ బోర్డు సభ్యులు దాసరి శ్యామ్ రావు, జిల్లా ఉపాధ్యక్షురాలు, బౌరంపేట్ మాజీ సర్పంచ్ కొమ్ము మంగమ్మ, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి, సీనియర్ నాయకులు ఏ. శ్రీశైలం యాదవ్, దమ్మగారి ప్రభాకర్ రెడ్డి, రాళ్లబండ్ల నరసింహ చారి, నర్సింగ్ రావ్, ఎం. వెంకటేష్ నాయక్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు దమ్మగారి సీతారాం రెడ్డి, తురాయి భాను గౌడ్, ఉపాధ్యక్షురాలు ఎన్. రోజా, కార్యదర్శి తలారి రాజ్ కుమార్, యువమోర్చ నాయకులు ఎం. అతీష్ బాబు, ఆకుల యశ్వంత్ పటేల్ సహా పలువురు బీజేపీ నాయకులు హాజరయ్యారు.

సూర్య
www.suryaa.com
జోన్ ఇన్‌ఛార్జ్‌లు, విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
నాగోల్, హయత్‌నగర్
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# సహకార రుణాలను సంఘాలకు అధికంగా ఇచ్చి ప్రోత్సహించాలి

### జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి





సిటీబ్యూరో,మేజర్న్యూస్ః హకార రుణాలను సంఘాలకు అధికంగా ఇచ్చి ప్రొత్సహించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి బ్యాంక్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మంగళవారం నాంపల్లి స్టేషన్ రోడ్డులోగల హైదరాబాద్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన బోర్డు సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సమావేశంలో ఈ ఆర్థిక సంవత్సరంకు సంబంధి ంచిన లక్ష్యం,డిపాజిట్స్ రుణాలు,ఇతర బ్యాంక్ అంశాలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సహకార బ్యాంక్ పరిధిలోకి వచ్చే అన్ని శాఖలు ఇచ్చిన లక్ష్యం ఈ మాసాంతానికి పూర్తి చేయాలని ఆమె సూచించారు. స్వయం సహకార సంఘాలకు రుణాలను ఏక్కువగా అందించి ప్రొత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఈ.ఓ. భాస్కర సుబ్రమణ్యం, జాయింట్ రిజిస్ట్రార్ రమాదేవి,నాబార్డ్ డి.డి.ఎం. హర్ష,అనిల్,డి.సి.ఓ.లు నాగేశ్వర్‌రావు, నాగలింగం చారి,బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరాభవం భయం వద్దు... అవమానం కూడా ఒక బహుమానమే! : హాస్యబ్రహ్మ శంకరనారాయణ

### ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళనం





చందానగర్,మేజర్ న్యూస్ : ఉగాది సందర్భంగా చందానగర్‌లో నిర్వహించిన కవి సమ్మేళనం హాస్యరసంతో సాహిత్య సౌరభంతో కళకళలాడింది. శ్రీ విశాఖ శారదాపీఠ పాలిత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హాస్యబ్రహ్మ డాక్టర్ శంకరనారాయణ ప్రసంగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. "పరాభవనామ సంవత్సరంలో అన్నీ పరాభవాలు జరుగుతాయని భయపడాల్సిన అవసరం లేదు. కొన్ని సందర్భాల్లో అవమానం కూడా ఒక బహుమానమే అవుతుంది" అని ఆయన చమత్కారంగా అన్నారు. "పేరులో ఏముంది? మన్మథనామ సంవత్సరంలో అందరూ మన్మథులయ్యారా? రాక్షస నామ సంవత్సరంలో అందరూ రాక్షసులయ్యారా?" అంటూ సభను నవ్వుల్లో ముంచెత్తారు.ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శన సత్యసాయి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాసింధు డాక్టర్ ఆలపాటి అధ్యక్షతన సాగిన ఈ కవి సమ్మేళనంలో ఈ కార్యక్రమంలో దేవాలయం పాలకమండలి సభ్యులు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విజయలక్ష్మి, వాణి సాంబశివరావు, ఉమా చంద్రశేఖర్, అమ్మయ్య చౌదరి, శివరామకృష్ణ, జనార్ధన్, జివి రావు, జిల్ మల్లేష్, నందూరి వెంకటేశ్వర రాజు, శివరామిరెడ్డి భక్తులు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్ రామ్‌ల విగ్రహాలను పునర్మిర్మాణం పనులను అడ్డుకుంటే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం

### సీతాఫలమండి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్




సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి ప్రాంతంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహ పునర్నిర్మాణం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పద్మారావు తన సొంత ఖర్చులతో అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలను సీతాఫలమండి చౌరస్తాలో ఎస్సీ, ఎస్టీ సంఘాల సమక్షంలో పునర్నిర్మాణాలు ప్రారంభించారు. అయితే, ఈ విగ్రహ నిర్మాణానికి స్థానిక దుకాణదారులు అడ్డంకులు సృష్టించడం వల్ల స్థానిక దళిత నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. **విగ్రహ పునర్మిర్మాణం:** పనులు స్థానిక ఎమ్మెల్యే పద్మారావు స్వయంగా తన స్వంత ఖర్చుపెట్టి అంబేడ్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలను పునర్నిర్మాణం చేస్తున్నారు. సీతాఫలమండి చైరస్తా, ఎస్సీ, ఎస్టీ సంఘాల సమక్షంలో కొందరు దుకాణదారులు విగ్రహ నిర్మాణానికి ఆటంకాలు కలిగిస్తున్నారని స్థానిక దళిత నాయకులు ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితి స్థానిక సమాజంలో బాబా సాహెబ్ అంబేడ్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ వంటి మహానుభావుల విగ్రహాలకు గౌరవం కల్పించడంలో సవాళ్లను సూచిస్తుంది. ఈ సమస్యకు తక్షణ పరిష్కారం మరియు సమాజ సమగ్రతకు దోహదపడే చర్యలు తీసుకోవాలి. స్థానిక ఎస్సీ, ఎస్టీ నాయకులందరూ ఏకం కావాలని సీతాఫలమండి ఎస్సీ, ఎస్టీ నాయకులు కోరుతున్నారు.

# గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

### ఎమ్మెల్యే గాంధీ





హఫీజ్‌పేట్,మేజర్ న్యూస్ : హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని సీనియర్ నాయకులు గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో దవాత్-ఏ-ఇఫ్తార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం పవిత్రతను, ఉపవాస దీక్షల ద్వారా సమాజంలో శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వం పెంపొందుతాయని తెలిపారు. సీనియర్ నాయకులు గౌతమ్ గౌడ్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, నాయకులు , కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## డిఈ ఈసెట్-2026కు ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది ఏప్రిల్,15- కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. రవికాంత్‌రావు

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః రాష్ట్రంలోని ప్రభుత్వ,ప్రైవేట్ డైట్ కళాశాలల్లో రెండెళ్ళ డిప్లోమా ఇన్ ఏలిమెంటరీ ఏడ్యుకేషన్,డిప్లోమా ఇన్ ప్రీ- స్కూల్ ఏడ్యుకేషన్ కోర్సుల్లో 2026-28 విద్యా సంవత్సరానికిగాను ప్రవేశాలకోసం నిర్వహించే డిఈఈ సెట్ -2026 దరఖాస్తు ప్రక్రియ మార్చి,15వ తేదినుంచి ప్రారంభం అయిందని నేరెడ్‌మేట్‌లోని ప్రభుత్వ డైట్ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. రవికాంత్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు మార్చి,15వ తేది ఉదయం 10.30 గంటలనుంచి ఏప్రిల్,15వ తేది రాత్రి 11.30 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రవేశ పరీక్ష డిఈఈసెట్-2026 ప్రవేశ పరీక్షను మే,21వ తేది,22వ తేదిల్లో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్షకు ఇంటర్మీడియేట్ లేదా సమానమైన విద్యార్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తుకు తగిన అర్హులని, మార్చి,2026లో ఇంటర్మీడియేట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాస్తున్న విద్యార్థులుకూడా దరఖాస్తు చేసుకోడానికి తగిన అర్హులన్నారు. దరఖాస్తూ ఫీజు సాధారణ అభ్యర్థులకు రూ.500లు,ఏస్సీ,ఏస్టీ,దివ్యాంగ అభ్యర్థులకు రూ.450లు దరఖాస్తు ఫీజును ఆన్‌లైన్ పేమెంట్ గేట్‌వ్ద్వారా మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. రవికాంత్‌రావు మాట్లాడూతూ ఉపాధ్యాయ వృత్తిపై తగిన ఆసక్తి ఉన్న అర్హులైన అభ్యర్థులు మాత్రమే ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రవేశ పరీక్షకు సంబంధించిన పూర్తి వివరాలు, సిలబస్,మోడల్ పేపర్లు,ఇతర సమాచారంకోసం తమ అధికారిక వెబ్‌సైట్‌ను చూడాలని ఆయన కోరారు.

# ధర్నాకు అనుమతి లేదు!!:

గ్రామపంచాయితీ కార్మికులు తమ డిమాండ్ల సాధనకు ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేయాలని పిలుపు నిచ్చారు.అసెంబ్లీ జరుగుతున్న నేపథ్యంలో ధర్నాకు అనుమతిని పోలీసులు నిరాకరించారు.దీంతో దర్నాకు పలు జిల్లాల నుండి వచ్చిన గ్రామ పంచాయితీ కార్మికులు అయోమయానికి గురయ్యారు.ధర్నాకు వచ్చిన కార్మికులను పోలీసులు వెనక్కు పంపించి వేశారు. కార్మికులు పోకుండా అడ్డుకుంటే వారిని అరెస్టు చేసేందుకు పోలీసులు మహిళా పోలీసులను పహారా వుంచారు.కార్మికులను పీఎస్ లకు తరలించేకు వాహనాలను సిద్ధం చేశారు దీంతో కార్మికులు చేసేదేమిలేక రోడ్ల వెంట నిరీక్షివ స్తూ గడిపారు.కొందరు వెళ్లిపోవడం కన్పించింది గ త 2 రోజులుగా ధర్నా చౌక్ వద్ద కన్పిస్తున్న దృశ్యాలు ఇవే!! : **ముషీరాబాద్‌మేజర్ న్యూస్**

# గుంతకల్లు డివిజన్‌లో గుంతకల్లు-బళ్లారి సెక్షన్ మధ్య భద్రతా తనిఖీ

### దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ



హైదరాబాద్, మేజర్న్యూస్ : దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ గుంతకల్లు డివిజన్లోని గుంతకల్లు-బళ్లారి సెక్షన్లో భద్రతా తనిఖీని నిర్వహించారు. ఈ తనిఖీ సమయంలో ఆయనతో పాటు గుంతకల్లు డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ చంద్ర శేఖర్ గుప్తా, డివిజన్ నుండి ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు..జనరల్ మేనేజర్ గుంతకల్లు నుండి రియర్ విండో తనిఖీని ప్రారంభించి ఆ సెక్షన్ లోని రైల్వే ట్రాక్‌లు, వంపులు, లెవెల్ క్రాసింగ్‌లు, సిగ్నలింగ్ వ్యవస్థ, వంతెనల భద్రతా అంశాలను పరిశీలించి, అధికారులతో వివిధ భద్రతా అంశాలపై చర్చించారు. ఈ తనిఖీ సమయంలో ఆ సెక్షన్ రద్దీ, ట్రాక్ సాంద్రత గురించి ఆరా తీసి, రైల్ల నిర్వహణలో ఎదురయ్యే సమస్యల గురించి చర్చించారు. ఈ సంధర్భంగా జనరల్ మేనేజర్ రైల్వే ట్రాక్ ను నిర్వహణ పనుల కోసం తీసుకునే ముందు, నిర్వహణ సమయంలో రైళ్ల సమయపాలనను పాటించేలా చూసేందుకు గాను ఇంజనీరింగ్, సిగ్నల్స్ ఆపరేషన్స్ వంటి సంబంధిత విభాగాలతో సమన్వయం ఏర్పర్చుకొని ముందస్తు ప్రణాళికను రూపొందించాలని ఆయన గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్ ను ఆదేశించారు. ఈ తనిఖీలో అధికారులు ఆ సెక్షన్‌లోని కీలకమైన, సున్నితమైన ప్రాంతాలపై, అలాగే ట్రాక్‌ను పటిష్టం చేయడానికి మరియు సెక్షనల్ వేగాన్ని పెంచడానికి అందుబాటులో ఉన్న ప్రణాళికలపై జనరల్ మేనేజర్‌కు వివరంగా తెలియజేశారు. జనరల్ మేనేజర్ రైలు కార్యకలాపాలలో మరింత అప్రమత్తంగా ఉండాలని, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను/సిబ్బందిని ఆదేశించారు. వేగపరిమితులను నిశితంగా పర్యవేక్షిస్తూ రైళ్లు సమయాను సారంగా సజావుగా నడిచేలా చూడాలని కూడా ఆయన అధికారులకు సూచించారు.